# శుభోదయం!

ప్రతీ అక్షరం..ప్రజా సమరం......!

WWW.SUBHODAYAMDAILY.COM

ఆంధ్ర ప్రదేశ్ సంపుటి :02 సంచిక :164 ఎడిటర్ వి.శ్రీనివాసరావు శుక్రవారం సెప్టెంబర్ 05 2025


## చంద్రబాబు కేబినెట్ కీలక నిర్ణయం.. ఇకపై రూ.25 లక్షల వరకు ఉచిత వైద్యం!

-యూనివర్సల్ హెల్త్ పాలసీకి ఏపీ కేబినెట్ ఆమోదం
-ప్రతి కుటుంబానికి ఏటా రూ. 25 లక్షల ఆరోగ్య బీమా
-రాష్ట్రవ్యాప్తంగా 1.63 కోట్ల కుటుంబాలకు లబ్ధి
-ఆరు గంటల్లోనే వైద్య చికిత్సకు అనుమతులు
-2,493 నెట్‌వర్క్ ఆసుపత్రుల్లో ఉచిత వైద్య సేవలు
-మొత్తం 3,257 రకాల చికిత్సలు అందుబాటులోకి

ఆంధ్రప్రదేశ్ ప్రజల ఆరోగ్య భద్రత దిశగా ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలోని ప్రభుత్వం ఒక చారిత్రక నిర్ణయం తీసుకుంది. రాష్ట్రంలోని ప్రతి కుటుంబానికి ఏటా రూ.25 లక్షల వరకు ఉచిత వైద్యం అందించే 'యూనివర్సల్ హెల్త్ పాలసీ'కి రాష్ట్ర మంత్రివర్గం ఆమోదముద్ర వేసింది. గురువారం అమరావతిలో సీఎం చంద్రబాబు అధ్యక్షతన జరిగిన కేబినెట్ సమావేశంలో ఈ మేరకు కీలక నిర్ణయం తీసుకున్నారు.'ఆయుష్మాన్ భారత్ - ఎన్టీఆర్ వైద్య సేవ' పథకం కింద ఈ కొత్త విధానాన్ని అమలు చేయనున్నారు. ఈ నిర్ణయంతో రాష్ట్రంలోని అర్హులైన సుమారు కోటి 63 లక్షల కుటుంబాలకు భారీ ప్రయోజనం చేకూరనుంది. అత్యవసర సమయాల్లో వైద్యం కోసం పేద, మధ్యతరగతి ప్రజలు అప్పులపాలు కాకుండా చూసేందుకు ఈ పథకం దోహదపడనుంది.ఈ పథకం అమలులో వేగం, పారదర్శకతకు ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇచ్చింది. వైద్య చికిత్సలకు కేవలం 6 గంటల్లోనే అనుమతులు మంజూరు చేసేలా ప్రత్యేకంగా 'ప్రీ ఆథరైజేషన్ మేనేజ్‌మెంట్' వ్యవస్థను ఏర్పాటు చేయనున్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఎంపిక చేసిన 2,493 నెట్‌వర్క్ ఆసుపత్రుల్లో ప్రజలకు ఉచితంగా వైద్య సేవలు అందుబాటులో ఉంటాయి. హైబ్రిడ్ విధానంలో మొత్తం 3,257 రకాల చికిత్సలను ఈ పథకం పరిధిలోకి తీసుకొచ్చారు.ఈ పాలసీ ప్రకారం, రూ. 2.5 లక్షల లోపు వైద్య చికిత్సల క్లెయిమ్‌లను



ఇన్సూరెన్స్ కంపెనీలు పర్యవేక్షిస్తాయి. రూ. 2.5 లక్షల నుంచి రూ. 25 లక్షల వరకు అయ్యే భారీ వైద్య ఖర్చులను ఎన్టీఆర్ వైద్య సేవా ట్రస్ట్ ద్వారా నేరుగా రాష్ట్ర ప్రభుత్వమే భరించనుంది. ఉదయం 11 గంటలకు ప్రారంభమైన ఈ సమావేశంలో మంత్రులతో చర్చించిన అనంతరం సీఎం చంద్రబాబు ఈ కీలక నిర్ణయాలకు ఆమోదం తెలిపారు

## త్వరలోనే ఏపీకి మరో వందే భారత్ రైలు:

### - కేంద్ర సహాయమంత్రి శ్రీనివాసవర్మ

ఏపీకి మరో వందే భారత్ రైలు వస్తోందని కేంద్ర ఉక్కు, భారీ పరిశ్రమల శాఖ సహాయమంత్రి భూపతిరాజు శ్రీనివాసవర్మ వెల్లడించారు. త్వరలోనే నరసాపురం నుంచి చెన్నైకి వందే భారత్ రైలును ప్రారంభించనున్నట్లు ఆయన ప్రకటించారు. దీంతోపాటు నరసాపురం-అరుణాచలం ఎక్స్‌ప్రెస్ సేవలను కూడా క్రమబద్ధీకరించనున్నట్లు హామీ ఇచ్చారు.తన పార్లమెంట్ నియోజకవర్గమైన నరసాపురం అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తున్నట్లు శ్రీనివాసవర్మ తెలిపారు. నియోజకవర్గంలో రైల్వే, జాతీయ రహదారుల ప్రాజెక్టులపై దృష్టి సారించినట్లు పేర్కొన్నారు. రూ.3,200 కోట్ల అంచనా వ్యయంతో 165వ జాతీయ రహదారి విస్తరణకు సంబంధించిన డీపీఆర్ సిద్ధమైందని వెల్లడించారు. పరిపాలన సౌలభ్యం కోసం అన్ని ప్రభుత్వ కార్యాలయాలు ఒకేచోట ఉండేలా కొత్త కలెక్టరేట్ నిర్మాణంపై రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటుందని శ్రీనివాసవర్మ తెలియజేశారు.ఇక విశాఖ ఉక్కు కర్మాగారం భవిష్యత్తుపైనా ఆయన స్పష్టమైన హామీ ఇచ్చారు. స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ జరుగుతుందంటూ వస్తున్న ప్రచారాన్ని కొట్టిపారేశారు. ఈ ఆరోపణలను ఆయన



బాధ్యతారహితమైనవిగా అభివర్ణించారు.ప్లాంట్‌ను నష్టాల నుంచి గట్టెక్కించి, తిరిగి లాభాల బాట పట్టించేందుకు కేంద్రం కట్టుబడి ఉందని శ్రీనివాసవర్మ స్పష్టం చేశారు. పరిశ్రమ ప్రయోజనాల కోసం కొన్ని కఠినమైన నిర్ణయాలు తీసుకోవాల్సి ఉంటుందని తెలిపారు. కార్మికులు, ట్రేడ్ యూనియన్ నాయకులందరి సహకారంతో కర్మాగారాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తామని ఆయన భరోసా ఇచ్చారు. జీఎస్టీ తగ్గింపు వంటి సాహసోపేత చర్యల ద్వారా విప్లవాత్మక మార్పులు తీసుకువస్తామని వివరించారు.

## మా బంధం దౌత్యానికి మించినది:

### - సింగపూర్‌పై మోదీ కీలక వ్యాఖ్యలు-ఏఐ, గ్రీన్ షిప్పింగ్ వంటి భవిష్యత్ రంగాల్లో సహకారం
### -చెన్నైలో సింగపూర్ సహకారంతో నైపుణ్యాభివృద్ధి కేంద్రం
### - వాణిజ్య ఒప్పందాల సమీక్షకు ఇరు దేశాల నిర్ణయం
### -యూపీఐ-పేనౌ అనుసంధానంలో చేరిన మరో 13 భారత బ్యాంకులు

భారత్, సింగపూర్ మధ్య సంబంధాలు కేవలం దౌత్యపరమైన అంశాలకే పరిమితం కాదని, ఇరు దేశాల భాగస్వామ్యం సాంప్రదాయ రంగాలను దాటి అత్యాధునిక సాంకేతిక రంగాల వైపు శరవేగంగా విస్తరిస్తోందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ స్పష్టం చేశారు. సింగపూర్ ప్రధాని లారెన్స్ వాంగ్‌తో కలిసి గురువారం న్యూఢిల్లీలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇరు దేశాల మధ్య సంబంధాలు పరస్పర ప్రయోజనాలే లక్ష్యంగా, శాంతి, శ్రేయస్సు అనే ఉమ్మడి దార్శనికతతో ముందుకు సాగుతున్నాయని మోదీ అన్నారు.సింగపూర్ ప్రధానిగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత లారెన్స్ వాంగ్ భారత్‌లో పర్యటించడం ఇదే మొదటిసారి. ఇరు దేశాల మధ్య దౌత్య సంబంధాలు ఏర్పడి 60 ఏళ్లు పూర్తవుతున్న సందర్భంగా ఈ పర్యటనకు మరింత ప్రాధాన్యత లభించింది. ఈ సందర్భంగా మోదీ మాట్లాడుతూ, "భారత్ 'యాక్ట్ ఈస్ట్' విధానంలో సింగపూర్ ఒక కీలకమైన స్తంభం లాంటిది. ఇండో-పసిఫిక్ ప్రాంతంలో శాంతి, స్థిరత్వం కోసం ఆసియాన్‌తో కలిసి పనిచేయడం కొనసాగిస్తాం" అని పేర్కొన్నారు.భవిష్యత్ భాగస్వామ్యం కోసం ఒక స్పష్టమైన రోడ్‌మ్యాప్‌ను సిద్ధం చేసినట్లు ప్రధాని వెల్లడించారు. ఇకపై సహకారం అధునాతన తయారీ, గ్రీన్ షిప్పింగ్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ), క్వాంటం టెక్నాలజీ, పట్టణ నీటి నిర్వహణ వంటి నూతన రంగాలకు విస్తరిస్తుందని తెలిపారు. ఇందులో భాగంగా సింగపూర్ సహకారంతో చెన్నైలో 'నేషనల్ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఫర్ స్కిల్లింగ్' ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటించారు. ఈ కేంద్రం ద్వారా అధునాతన తయారీ రంగంలో అవసరమైన నైపుణ్యం కలిగిన మానవ వనరులను తీర్చిదిద్దుతామని వివరించారు.డిజిటల్ కనెక్టివిటీలో భాగంగా ఇప్పటికే విజయవంతమైన యూపీఐ-పేనౌ అనుసంధానంలో కొత్తగా మరో 13 భారతీయ బ్యాంకులు చేరినట్లు మోదీ తెలిపారు. ద్వైపాక్షిక సమగ్ర ఆర్థిక సహకార ఒప్పందంతో (%జజుజూా%) పాటు, ఆసియాన్‌తో ఉన్న స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాన్ని కూడా నిర్ణీత సమయంలో సమీక్షించాలని ఇరు దేశాలు నిర్ణయించాయని ఆయన పేర్కొన్నారు. గుజరాత్‌లోని గిఫ్ట్ సిటీ ఇరు దేశాల స్టాక్ మార్కెట్లను కలుపుతూ ఒక వారధిగా నిలుస్తోందని ప్రధాని మోదీ అన్నారు. ఆగ్నేయాసియాలో సింగపూర్ భారత్‌కు అతిపెద్ద వాణిజ్య భాగస్వామి అని, రక్షణ సంబంధాలు కూడా రోజురోజుకు బలపడుతున్నాయని ఆయన గుర్తు చేశారు



## కామారెడ్డిలో ఏరియల్ సర్వే చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

### వరద నష్టంపై కలెక్టరేట్‌లో ముఖ్యమంత్రి సమీక్ష

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కామారెడ్డి జిల్లాలో వరద ప్రభావిత ప్రాంతాల్లో ఏరియల్ సర్వే నిర్వహించారు. ఆయన వెంట టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్, మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు ఉన్నారు. వరద ప్రభావిత ప్రాంతాల్లో ఏరియల్ సర్వే చేయడంతో పాటు బాధితులతో ఆయన మాట్లాడారు.వరద నష్టంపై కలెక్టరేట్‌లో ముఖ్యమంత్రి సమీక్ష నిర్వహించారు. వరదల కారణంగా ఎంత నష్టం జరిగింది, ఎన్ని నిధులు అవసరమో నివేదిక ఇవ్వాలని అధికారులను ఆదేశించారు. మరమ్మతులు, నిర్మాణాలు తాత్కాలికంగా కాకుండా శాశ్వత ప్రాతిపదికన చేపట్టాలని సూచించారు.ప్రభుత్వ శాఖల మధ్య సమన్వయం ఉంటేనే వరద నష్టాలను తగ్గించగలమని ముఖ్యమంత్రి అన్నారు. ఎవరికి వారు ఉంటామంటే క్రైసిస్ మేనేజ్‌మెంట్ చేయలేమని ఆయన స్పష్టం



చేశారు. ఎరువుల పంపిణీలో సమన్వయం లోపం వల్లే సమస్యలు వస్తున్నాయని ఆయన వ్యాఖ్యానించారు.యూరియా పంపిణీలో ముందుగా రైతులకు టోకెన్లు ఇచ్చి గందరగోళం లేకుండా చూడాలని సూచించారు. సమస్య వచ్చినప్పుడు రాజకీయాలకు అతీతంగా వ్యవహరించాలని ఆయన అన్నారు. ఉమ్మడి నిజామాబాద్ జిల్లా సమస్యలపై 15 రోజుల తర్వాత మరోసారి సమీక్ష నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు.

## సుప్రీంకోర్టులో పిన్నెల్లి సోదరులకు ఊరట

పల్నాడు జిల్లాలో సంచలనం సృష్టించిన జంట హత్యల కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న వైసీపీ మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి, ఆయన సోదరుడు వెంకట్రామిరెడ్డికి దేశ అత్యున్నత న్యాయస్థానంలో భారీ ఊరట లభించింది. ఈ కేసులో వారిని అరెస్ట్ చేయకుండా సుప్రీంకోర్టు మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. తమకు ముందస్తు బెయిల్ నిరాకరిస్తూ ఆంధ్రప్రదేశ్ హైకోర్టు ఇచ్చిన తీర్పును సవాలు చేస్తూ పిన్నెల్లి సోదరులు దాఖలు చేసిన పిటిషన్‌పై విచారణ జరిపిన ధర్మాసనం ఈ మేరకు ఆదేశాలు ఇచ్చింది.అంతకుముందు, ఈ కేసులో ముందస్తు బెయిల్ కోరుతూ పిన్నెల్లి సోదరులు హైకోర్టును ఆశ్రయించగా, వారి పిటిషన్‌ను న్యాయస్థానం కొట్టివేసింది. హైకోర్టు నిర్ణయంతో తమకు అరెస్ట్ ముప్పు పొంచి ఉందని భావించిన వారు, సుప్రీంకోర్టు తలుపు తట్టారు. వారి వాదనలను పరిగణనలోకి తీసుకున్న సుప్రీంకోర్టు, తదుపరి ఉత్తర్వులు ఇచ్చేవరకు వారిని అరెస్ట్ చేయవద్దని స్పష్టం చేసింది. ఈ వ్యవహారంపై వివరణ ఇవ్వాలని కోరుతూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంతో పాటు ఇతర ప్రతివాదులకు నోటీసులు జారీ చేసింది.పల్నాడు జిల్లా వెల్దుర్తి మండలం గుండ్లపాడు గ్రామానికి చెందిన టీడీపీ నాయకులు జవిశెట్టి వెంకటేశ్వర్లు, జవిశెట్టి కోటేశ్వరరావు హత్యకు గురైన ఘటనలో పిన్నెల్లి సోదరులపై మే 25న పోలీసులు కేసు నమోదు చేశారు. భారత శిక్షాస్మృతిలోని సెక్షన్ 302 (హత్య) కింద నమోదు చేసిన ఈ కేసులో పిన్నెల్లి రామకృష్ణారెడ్డిని ఏ6గా, ఆయన సోదరుడు వెంకట్రామిరెడ్డిని ఏ7గా చేర్చారు. ఈ కేసులో మొత్తం ఏడుగురిని నిందితులుగా పేర్కొన్నారు. తాజాగా సుప్రీంకోర్టు ఉత్తర్వులతో పిన్నెల్లి సోదరులకు తాత్కాలికంగా అరెస్ట్ నుంచి ఉపశమనం లభించినట్లయింది.



# డక్కిలి మండలంలో బార్లను తలపిస్తున్న బెల్ట్ షాపులు

వెంకటగిరి, నియోజకవర్గం ఇంచార్జ్ - విసీ.సుబ్బరాయుడు (శుభోదయం న్యూస్): తిరుపతి జిల్లా డక్కిలి మండలం మండల పరిధిలో ఉన్న పల్లెల్లో బెల్ట్ షాపుల దందా జోరుగా సాగు తోంది. పల్లెలు, మారుమూల గ్రామాలు మత్తులో జోరుగా కొనసాగుతున్నాయి. గ్రామాల్లో పుట్టగొడుగుల్లా బెల్ట్ దుకాణాలు వెలుస్తున్నాయి. నిబంధనలకు విరుద్ధంగా బెల్టు షాపులు ఏర్పాటు చేసి అధిక ధరలకు విక్రయిస్తున్నారు. అనేక మంది బెల్ట్ షాపుల్లో మద్యం కొనుగోలు చేసి జేబులు గుల్ల చేసుకుంటున్నారు. అప్పులు చేసి తాగడంతో కాపురాలు వీధిపాలవుతున్నాయి. హెడ్ కోటర్ డక్కిలి నుంచి మండలం వ్యాప్తంగా గ్రామాల్లో బెల్ట్ షాపుల దందా జోరుగా సాగు తోంది. పల్లెల్లో బెల్ట్ దుకాణాలను అక్కడ బార్ల ను తలపించేలా అక్రమంగా బెల్ట్ విక్రయం సాగుతుంది. పల్లెలు, మారుమూల గ్రామాలు రాత్రింబ వళ్లు మత్తులో జోగుతున్నాయి. నిబంధనలకు విరుద్ధంగా గ్రామాల్లో పుట్టగొడుగుల్లా బెల్ట్ షాపులు వెలుస్తున్నాయి. షాపులు ఏర్పాటు చేసి అధిక ధరలకు మద్యం విక్ర యిస్తున్నారు. అనేక మంది అప్పులు చేసి తాగడంతో కాపు రాలు వీధి పాలవుతున్నాయి. నిబం ధనలకు విరుద్ధంగా మద్యం అమ్మకాలు జరుపుతున్నారు. గ్రామాల్లో ఎటువంటి అను మతులు లేకుండా ఏర్పాటు చేసుకున్న బెల్ట్ షాపులలో తెల్లవారుజాము నుంచి రాత్రి వరకు మద్యం అమ్మకాలు జరుపుతున్నారు. మద్యం అమ్మకాలు ప్రభుత్వ అనుమతితో నడిచే వైన్ షాపులు ఉదయం 10 గంటల నుంచి రాత్రి పది గంటల వరకు కొనసాగుతాయి. కానీ బెల్ట్ షాపులకు మాత్రం జెండా పండుగ గాంధీ జయంతి, పండుగలు అనే తేడా లేకుండా 24 గంటలు డక్కిలి మండలం వ్యాప్తంగా మద్యం అమ్మకాలు జరుగుతుండడం గమ నార్హం. వైన్ షాపులు రాత్రి 10 గంటలకు మూసివేయగా బెల్టాపుల్లో మాత్రం ఏ మధ్య రాత్రి అయినా తలుపు తట్టిన క్షణం ఏటీఎం లాగా కావలసిన మద్యం లభిస్తుంది. మద్యం దుకాణాల



నుంచి బెల్టు షాపులకు సరఫరా, చేస్తున్నారని ఆరోపణలు ఉన్నవి మండలంలోని చుట్టుపక్కల గ్రామాలు కలుపుకొని 200 పైగా బెల్ట్ షాపులు ఉన్నాయని కొందరి విశ్లేషకులు మాట ఇప్పటికైనా సంబంధిత అధికారులు బెల్ట్ షాపులపై తగిన చర్యలు తీసుకోవాలని స్థానిక ప్రజలు కోరుకుంటున్నారు.

# రోగులకు మెరుగైన వైద్యం అందించండి

## సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ డివిజన్ కార్యదర్శి బి సురేష్

గుంతకల్లు ప్రతినిధి - పల్లె రామాంజనేయులు సెప్టెంబర్ 5 (శుభోదయం న్యూస్): అనారోగ్యంతో వచ్చే వారికి మెరుగైన వైద్య సేవలందించాలనిసిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ పార్టీ డివిజన్ కార్యదర్శి బి సురేష్ సూచించారు గురువారం ఆధ్వర్యంలో ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ ని సందర్శించి జ్వరం వచ్చి అడ్మిట్ అయిన వారిని, డెలివరీ అయిన మహిళలను, పురిటి పిల్లలకు అందుతున్న వైద్యం గురించి వారిని కలిసి మాట్లాడడం జరిగినది . ఆగస్టు 31 వ తారీకు రాత్రి రెండు గంటలసేపు ఆస్పత్రిలో కరెంటు లేకపోవడంతో గైనిక్ వార్డులో డెలివరీ అయిన మహిళలు, పురిటి పిల్లలు నరకయాతన అనుభవించినారని ఈ విషయం ఆసుపత్రి సూపర్డెంట్ జయవర్ధన్ రెడ్డి దృష్టికి తీసుకొని వెళ్లిన స్పందించకుండా తీవ్ర నిర్లక్ష్యంగా వ్యవహరించినారని తెలుపుతున్నారు. మంచాల మీద ఎక్కడ కూడా బెడ్ షీట్లు వేయకుండా ఉన్నారు . ప్రతిరోజు దాదాపుగా 700 మంది రోగులు ఆసుపత్రికి వచ్చి ఓపిలో చూపించుకుంటున్నారు . ఆస్పత్రిలో ఎక్కడ ఏ వార్డు ఉంది. ఏ డాక్టర్ ఏ రూములో ఎక్కడ ఉన్నారు. మందులు ఎక్కడ ఇస్తారు, ఇంజెక్షన్లు ఎక్కడ వేస్తారు తెలిపే బోర్డులు లేకపోవడంతో ఆసుపత్రికి వచ్చిన రోగులు తీవ్ర ఇబ్బందులకు గురి అవుతున్నారు. పై విషయాలు అన్నింటి మీద ఆసుపత్రి సూపర్డెంట్ డాక్టర్ జయవర్ధన్ రెడ్డిని కలిసి మాట్లాడడం జరిగినది. పై విషయాలు మీద డాక్టర్ తో మాట్లాడుతూ ఆస్పత్రికి వచ్చే రోగులకు ఎక్కడ ఎటువంటి ఇబ్బందులు లేకుండా 24 గంటలు వైద్యులు అందుబాటులో ఉంటూ రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని ఎక్కడా ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూడాలి, రోగులకు ఎటువంటి ఇబ్బందులు



కలిగిన పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని తెలుపుతున్నాము.

ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ గుంతకల్ డివిజన్ కమిటీ కార్యదర్శి బి సురేష్ , డివిజన్ కమిటీ సభ్యులు జిలాన్ , రామాంజనేయులు, ఐ ఎఫ్ టి యు కమిటీ సభ్యులు రామ్ దాస్, నారాయణ, భాష, విశ్వనాథ్, నాగార్జున, జానయ్య తదితరులు పాల్గొన్నారు.

# కానిస్టేబుల్ గా ఎంపిక అయినా హబీబ్ కంప్యూటర్ నేర్పించినగురువు జయన్నకు ఆత్మీయ కృతజ్ఞతలు

గుంతకల్లు ప్రతినిధి - పల్లె రామాంజనేయులు సెప్టెంబర్ 5(శుభోదయం న్యూస్): గుంతకల్లు పట్టణంలో యువశక్తి కంప్యూటర్ శిక్షణ సంస్థ డైరెక్టర్ జయన్న ను ఇన్స్టిట్యూట్ పూర్వ విద్యార్థి కె.హబీబ్ మర్యాద పూర్వకంగా కలిసి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.13 సంవత్సరాల క్రితం ఇదే ఇన్స్టిట్యూట్ లో కంప్యూటర్ శిక్షణ ను పూర్తి చేసుకున్నాను.ఇటీవల విడుదల చేసిన కానిస్టేబుల్ ఫలితాల్లో ఉత్తీర్ణత సాధించి సివిల్ కానిస్టేబుల్ ఉద్యోగం కు ఎంపికైన సందర్భంగా సంస్థ డైరెక్టర్ జయన్న ను కలిసి స్వీట్లు ఇస్తూ ఆనందం వ్యక్తం చేస్తూ అప్పటి జ్ఞాపకాలు గుర్తు చేసుకున్నారు.అపుడు మాకు ఇన్స్టిట్యూట్ లో మీరు నేర్పిన కంప్యూటర్ స్కిల్స్, మోటివేషన్ స్కిల్స్ , కమ్యూనికేషన్ స్కిల్స్ వలన ఈరోజు నేను ఉన్నత స్థాయికి చేరుకోవడానికి కారణమైన సంస్థ డైరెక్టర్ జయన్న కి మరియు సంస్థ కు ఎప్పటికీ రుణపడి ఉంటాను.అదేవిధంగా సుగుణాలలో మేటి,తన జ్ఞానాన్ని ఎప్పుడూ విద్యార్థుల వికాసం కోసం పాటు పడుతూ, ఎంతోమంది విద్యార్థులు కు ఆర్థిక సహాయం అందిస్తూ వారి హృదయాలలో శాశ్వత స్థానం పొందినారు.ఎంతో మంది నిరుద్యోగులకు సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిస్తూ.. క్రమశిక్షణ ను నేర్పిన శిక్షకుడివి.. విచక్షణ చెప్పే దీక్షకుడివి.. స్వార్థం లేని సంస్కారివి.. మేధస్సు ను పెంచే పెన్నిధివి....ఎన్నో సామాజిక సేవా కార్యక్రమాలు చేస్తూ అందరి మన్ననలను పొందిన సంస్థ డైరెక్టర్ జయన్న గారిని ఆదర్శం గా తీసుకుని నా వరకు ఏదైనా అవసరం ఉంటే



విద్యార్థులకు మరియు సంస్థ కు ఎప్పుడూ అందుబాటులో ఉంటానని పూర్వ విద్యార్థి హబీబ్ తెలిపారు. ఎంత పై స్థాయి కి ఎదిగినా చాలా సంవత్సరాలు తరువాత గుర్తు పెట్టుకొని వచ్చి కలసినందుకు సంస్థ డైరెక్టర్ జయన్న సంతోషం వ్యక్తం చేశారు.

## కడప జిల్లాలో లోకేష్ పర్యటనలో రాజంపేట ఇంచార్జ్ జగన్ మోహన్ రాజు ఆధ్వర్యంలో....పార్లమెంట్ కార్యదర్శి నాగముని రెడ్డి వినతి




సిద్ధవటం, మండలం విలేకరి - జాకీర్ హుస్సేన్ (శుభోదయం న్యూస్): కమలాపురం నియోజకవర్గ పర్యటనలో భాగంగా రాష్ట్ర యువనేత, మంత్రివర్యులు శ్రీ నారా లోకేష్ గారిని రాజంపేట ఇంచార్జి జగన్ మోహన్ రాజు గారి ఆధ్వర్యంలో పార్లమెంట్ కార్యదర్శి నాగముని రెడ్డి గారు కలిసారు. ఈ సందర్భంగా ఆయన, గతంలో పాదయాత్ర సందర్భంలో టక్కోలు గ్రామానికి వచ్చినప్పుడు ప్రస్తావించిన ఖాదర్ బంగాలా వంతెన నిర్మాణం పూర్తి విషయాన్ని మళ్లీ గుర్తు చేశారు.అలాగే, మహిళల సౌకర్యం కోసం శ్రీ శక్తి పతకం క్రింద, కడప మచుపల్లి బస్టాండ్ నుండి సిద్ధవటం వరకు ఉన్న బస్ సౌకర్యాన్ని మళ్లీ అమలు చేయాల్సిందిగా విజ్ఞప్తి చేశారు. పార్లమెంట్ కార్యదర్శి నాగముని రెడ్డి, మూలపల్లి రాజశేఖర్ యాదవ్, యువ నాయకుడు రాజా నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# న్యాయవాదులు విధులు బహిష్కరణ

ఏలూరు జిల్లా ప్రతినిధి- ప్రసాద్ (శుభోదయం న్యూస్):




జంగారెడ్డిగూడెం తశిల్దార్, ఆర్డీవో కార్యాలయాల ఎదుట కోర్ట్ న్యాయవాదులు విధులు బహిష్కరించి ఆందోళన చేపట్టారు బాపట్లలో న్యాయవాదిపై దాడి చేసిన సిఐ , ఎస్పై పై చర్యలు తీసుకోవాలని న్యాయవాదులు డిమాండ్ చేశారున్యాయవాదుల రక్షణ చట్టాలని కఠినంగా అమలు చేయాలని కోరుతూ జంగారెడ్డిగూడెం ఆర్డీవో కార్యాలయంలో వినతి పత్రం అందచేసిన న్యాయవాదులు.

## సియా ఫిల్లింగ్ స్టేషన్ ప్రారంభించిన ఎమ్మెల్యే బాలరాజు

పోలవరం ప్రతినిధి, (శుభోదయం న్యూస్): కొయ్యలగూడెం మండలం పొంగుటూరు గ్రామంలో సియా ఫిల్లింగ్ స్టేషన్‌ను గురువారం ఘనంగా ప్రారంభించారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో కేంద్ర మంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ తో కలిసి పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో



అభివృద్ధి దిశగా ఇలాంటి సౌకర్యాలు ఏర్పడటం సంతోషకరమని తెలిపారు. ప్రజలకు మరింత సౌకర్యం కలిగేలా కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని చెప్పారు. ఈ కార్యక్రమంలో మాజీ డిసిసిబి చైర్మన్ కరాటం రాంబాబు, జనసేన జిల్లా ప్రధాన కార్యదర్శి కరాటం సాయి, జనసేన మండల అధ్యక్షుడు తోట రవి, పట్టణ అధ్యక్షుడు మాదేపల్లి శ్రీనివాస్, బిజెపి జిల్లా అధ్యక్షులు విక్రమ కిషోర్, పార్లమెంట్ ఇంచార్జ్ కృష్ణ ప్రసాద్, రాష్ట్ర ఉపాధ్యక్షురాలు నిర్మలా కిషోర్, మండల బిజెపి అధ్యక్షుడు గొలిశెట్టి శ్రీనివాస్ తదితర కూటమి నాయకులు పాల్గొన్నారు.

## డప్పు కార్మికులకు అండగా నిలిచిన రాపూరు తెలుగుదేశం పార్టీ నాయకులు

వెంకటగిరి, నియోజకవర్గ%శీ% ఇన్చార్జ్ - విసి సుబ్బరాయుడు (శుభోదయం న్యూస్): నెల్లూరు జిల్లా రాపూరు మండలంలోని శానాయిపాలెం తాటిపల్లి గ్రామాలలో పేద డప్పు 25 మంది కార్మికులకు రాపూరు మండల తెలుగుదేశం పార్టీ నాయకులు తిక్కమనేని ప్రసాద్ నాయుడు సొంత నిధులతో తిరుపతి పార్లమెంట్ వాణిజ్య విభాగ ప్రధాన కార్యదర్శి.తిరుపతి పార్లమెంట్ అధికార ప్రతినిధి నువ్వుల శివరామకృష్ణ తో కలిసి డప్పు కార్మికులకు 25 డప్పులను పంపిణీ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో



తెలుగుదేశం పార్టీ నాయకులు మాట్లాడుతూ పేద డప్పు కార్మికులకు ఎల్లప్పుడు కూటమి ప్రభుత్వం వెన్ను దండుగ నిలబడుతుందని వారు తెలిపారు ఈ కార్యక్రమంలో సిద్దేశ్వర రావు. రోళ్ళ వెంకటస్వామి. గుండపనేని శివాజీ నాయుడు.గుండప్ప నేని మనోహర్ నాయుడు.రాళ్ల రాజగోపాల్. చిమ్మరి ఉదయ్ భాస్కర్. పిల్లి నరసింహులు. కొంచెం కృష్ణయ్య. శేషం చిన్న వెంకటయ్య. కత్తి పెంచల నరసయ్య. తెగచర్ల పెంచల నరసయ్య.తెగచర్ల అంకయ్య. పులిచెర్ల అశోకు. ఎదల రమణయ్య. తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ సరస్వతి విద్యా మందిరం హైస్కూల్లో ముందస్తు ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు

శుభోదయం న్యూస్: శ్రీ సరస్వతి విద్యా మందిర్ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ నందు డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జన్మదిన సందర్భంగా ముందస్తుగా ఉపాధ్యాయ దినోత్సవాన్ని జరుపుకోవడం జరిగింది . ఇందులో భాగంగా శ్రీ సరస్వతి విద్యా మందిర్ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ కరస్పాండెంట్ %+%. నరేష్ సార్ గారికి



8వ మరియు తొమ్మిదవ తరగతి విద్యార్థిని విద్యార్థులు స్వతహాగా చేసినటువంటి బొకేను అందించి ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు తెలపడం జరిగింది. కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ పాల్గొన్నారు.

# ఎరువుల దుకాణాలు తనిఖీ

శుభోదయం న్యూస్ :

మండలంలోని కొక్కంటి క్రాస్ నందు ఏడిఏ సనావుల్లా, మరియు తహసీల్దార్ షాబుద్దీన్, ఏవో భారతి, పోలీస్ శాఖ వారు ఎరువులు దుకాణాలు తనిఖీ చేసి స్టాక్ రిజిస్టర్ లు, ఆన్లైన్ ఎంట్రీ చెక్ చెయ్యడం జరిగింది. ఎరువుల నిల్వలు ఆన్లైన్ వ్యాత్యాసం ఉంటే డెటెన్షన్ చేసారు. 10.65 %వ్ం% డెటెన్షన్ చెయ్యడమైనది. ఎరువులు అమ్మకంలో



ఎటువంటి తప్పులు జరగకూడదు అని ఆలా చేస్తే చర్యలు తీసుకోవడం జరుగుతుంది అని ఏడి ఏ సనావుల్లా ఆదేశించారు.

ఉపాధ్యాయులు పర్యవేక్షణ చేస్తూ ఉండాలని ఆయన సూచించారు. విధి నిర్వహణలో సమయపాలన పాటిస్తూ విద్యార్థులకు నాణ్యమైన విద్యను విద్యార్థులకు అందించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో స్వచ్ఛభారత్ మండల కోఆర్డినేటర్ కూరాకుల సుబ్బారావు, విద్యా కమిటీ చైర్మన్ బాలు నాయక్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించిన మండల స్థాయి అధికారులు

కారంపూడి, (శుభోదయం న్యూస్ ):

కారంపూడి లోని బ్రహ్మనాయుడు జిల్లా పరిషత్ పాఠశాలలో డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజనాన్ని తహసిల్దార్ వెంకటేశ్వర్లు నాయక్, ఎంపీడీవో గంట శ్రీనివాస్ రెడ్డి, ఎంఈఓ 1 అనిల్ కుమార్, ఎంఈఓ 2 రవికుమార్ పరిశీలించి విద్యార్థులకు నాణ్యమైన భోజనం



అందించాలని అధికారులు తెలిపారు. గురువారం స్కూలులో విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. ముందుగా విద్యార్థులకు వడ్డించే అన్నం, కూరలు, గుడ్లు పరిశీలించారు. విద్యార్థిని, విద్యార్థులను ప్రతిరోజు భోజనం ఎలా ఉంటుంది అని అడిగి తెలుసుకున్నారు. 460మంది విద్యార్థులు హాజరయ్యారని, 360మంది విద్యార్థులకు భోజనం తయారు చేశామని, మిగిలిన 100 మంది విద్యార్థులు ఇంటి దగ్గర నుంచి క్యారేజీ తీసుకు వస్తున్నారని ప్రధానోపాధ్యాయులు ఐ శివ శేషురెడ్డి తెలియజేశారు. అనంతరం తాహసిల్దార్ వెంకటేశ్వర్లు నాయక్ మాట్లాడుతూ విద్యార్థులకు మధ్యాహ్నం పూట పెడుతున్న భోజనం సక్రమంగా నిర్వాహకులు వండి పెట్టాలన్నారు. దీనిపై ఎప్పటికప్పుడు స్థానిక పాఠశాల ఉపాధ్యాయులు పర్యవేక్షణ చేస్తూ ఉండాలని ఆయన సూచించారు. విధి నిర్వహణలో సమయపాలన పాటిస్తూ విద్యార్థులకు నాణ్యమైన విద్యను విద్యార్థులకు అందించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో స్వచ్ఛభారత్ మండల కోఆర్డినేటర్ కూరాకుల సుబ్బారావు, విద్యా కమిటీ చైర్మన్ బాలు నాయక్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## విగ్నేష్ హొటల్ ను ప్రారంభించిన పోలవరం ఎమ్మెల్యే చిర్రి

జీలుగుమిల్లి, (శుభోదయం న్యూస్):జీలుగుమిల్లి మండలం లోని అంబేద్కర్ విగ్రహం సమీపంలో నూతనంగా ఏర్పాటుచేసిన విగ్నేష్ హొటల్ ను పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, కొత్తగా ప్రారంభమవుతున్న వసతి, ఆహార సేవల వంటి హొటళ్లు ప్రజలకు మెరుగైన సౌకర్యాలు అందించడంతో పాటు ఉపాధి



అవకాశాలు కూడా కల్పిస్తాయని అన్నారు. వ్యాపారవేత్తలు ధైర్యంగా ముందుకు వచ్చి, కొత్త వ్యాపారాలు స్థాపించడం అభినందనీయమని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన మండల అధ్యక్షులు పసుపులే రాము, టిడిపి మండల అధ్యక్షులు సుంకవల్లి సాయి, జనసేన నాయకులు సరిపల్లి సత్యనారాయణ రాజు , కక్కిరాల రాము, స్థానిక ప్రజాప్రతినిధులు, కూటమి పార్టీ నాయకులు, వ్యాపార వర్గ ప్రతినిధులు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్ర శేఖర్ రెడ్డిని కలిసిన ఎంపీపీ గంగసాని లక్ష్మీ హుస్సేన్ రెడ్డి



పామూరు మండల రిపోర్టర్ బండి రమేష్ (శుభోదయం న్యూస్): ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్ర శేఖర్ రెడ్డి ని కలిసిన రాష్ట్ర మహిళా విభాగం జోనల్ అధ్యక్షురాలు, నెల్లూరు జిల్లా మహిళా విభాగం కమిటీ ఇంచార్జి. గంగసాని లక్ష్మీ హుస్సేన్ రెడ్డి ఈ కార్యక్రమంలో పామూరు వైఎస్ఆర్సిపి పార్టీ అధ్యక్షుడు గంగసాని హుస్సేన్ రెడ్డి , కల్లూరి రామిరెడ్డి , గట్ల విజయ భాస్కర్ రెడ్డి , కో ఆప్షన్స్ సభ్యులు టీచర్ నాయబ్ రసూల్ , జొన్నలగడ్డ గోవిందయ్య . తదితరులు పాల్గొన్నారు.

## బారసాల కార్యక్రమంలో పాల్గొన్న. కనిగిరి వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ పాలపర్తి వెంకటేశ్వర్లు, పట్టణ యువత అధ్యక్షులు మెంటా నరసింహారావు



పామూరు మండల రిపోర్టర్ బండి రమేష్ (శుభోదయం న్యూస్): పామూరు పట్టణంలోని సీనియర్ టిడిపి నాయకులు కనిగిరి తెలుగు యువత అధ్యక్షుడు తడిక మళ్ళ సుబ్బారావు మనవడు నామకరణ మహోత్సవం మరియు శ్రీ సత్యనారాయణ స్వామి వ్రతంలో పాల్గొన్న వంటి కనిగిరి వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ పాలపర్తి వెంకటేశ్వర్లు పామూరు తెలుగు యువత అధ్యక్షుడు మెంట నరసింహారావు బాబును ఆశీర్వదించి తీర్థ ప్రసాదాలు స్వీకరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పామూరు పట్టణ మాజీ అధ్యక్షుడు కాజా రంతుల్లా కోడిగుంపల నాయబ్ తదితరులు పాల్గొన్నారు.

## మితికేల వారి నూతన గృహప్రవేశం కార్యక్రమంకు హాజరైన ఇంచార్జి దద్దాల



పామూరు మండల రిపోర్టర్ బండి రమేష్ (శుభోదయం న్యూస్): చెన్నై నవలూరులో మితికేల వరుణ్ కుమార్, శ్రీమతి రమ్య గార్ల నూతన గృహప్రవేశం కార్యక్రమంకు హజరై కొత్త ఇంట్లో మీరు సంతోషంగా, సుఖ సంతోషాలతో ఉండాలని, ఎల్లప్పుడూ ఆనందం,శ్రేయస్సు వెల్లివిరియాలని ఆకాంక్షించి నూతన గృహప్రవేశ శుభాకాంక్షలు తెలియజేసిన కనిగిరి నియోజకవర్గం వైయస్ఆర్‌సీపీ ఇంచార్జి దద్దాల నారాయణ యాదవ్.ఈ గృహప్రవేశం వేడుకలో మూడమంచు వెంకటేశ్వర్లు,మేకల శ్రీనివాస్ యాదవ్,మితికాల వరుణ్ కుమార్, మితికేల గురవయ్య,దుగ్గిరెడ్డి ప్రతాపరెడ్డి, ఆవుల భాస్కర్ రెడ్డి,సైకం ఏడుకొండలు రెడ్డి,గొబ్బిళ్ళ శ్రీనివాసులు యాదవ్,పులి రామచంద్రారెడ్డి, పులి శేఖర్ రెడ్డి,అద్దంకి రమణయ్య,పులి మాల్యాద్రి రెడ్డి, షేక్ గౌస్ బాషా,బోర్రాజు రమణయ్య,పెరుగు సుబ్బరామయ్య,రేగలగడ్డ నరసింహులు,మితికాల రామకృష్ణ,మితికాల బాల గురవయ్య,కందుల కిషోర్ రెడ్డి, కొప్పాళ నరేంద్ర రెడ్డి, మితికాల నరేంద్ర, మితికాల రామతీర్థం, మితికాల గురునాథం తదితరులు పాల్గొన్నారు.

### వైఎస్ఆర్సిపి మండల అధ్యక్షులు గంగసాని హుస్సేన్ రెడ్డి ఆధ్వర్యంలో...

## బాబు ష్యూరిటీ - మోసం గ్యారంటీ కార్యక్రమం

పామూరు మండల రిపోర్టర్ బండి రమేష్ (శుభోదయం న్యూస్): బాబు షూరిటీ మోసం గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా గురువారం పామూరు మండలం వైయస్సార్సీపి పార్టీ మండల అధ్యక్షులు గంగసాని హుస్సేన్ రెడ్డి ఆధ్వర్యంలో చిలంకూర్ పంచాయతీ ఎస్సీ కాలనీ నందు నిర్వహించారు



ఈ కార్యక్రమంలో పామూరు మండలం జడ్పిటిసి సభ్యులు చప్పిడి సుబ్బయ్య , గట్ల విజయ భాస్కర్ రెడ్డి,కో ఆప్షన్ టీచర్ నాయబ్ రసూల్ , జొన్నలగడ్డ గోవిందయ్య, శ్రీరామ్ శ్రీనివాసులు, ఏలిక అచ్చయ్య, మిరియం రామారావు, పిరికిటి వెంకట నారాయణ,శీతనమైన వెంకటేశ్వర్లు, పిరికిటి సుబరత్తమ్మ, కోకటపల్లి మాధవరావు, కంచర్ల మల్లికార్జున,కంచర్ల రోశయ్య, కోడూరు రామసుబ్బారెడ్డి, జొన్నలగడ్డ ప్రహ్లాద్, గంధం భాస్కర్, డీకాల ఎలిసా, డీకాల దానియేలు,డీకాల కార్తీక్, గంధం లీనస్, గంధం హైజాక్, డీకాల యెహోను, డీకాల జకరయ్య,డీకాల లాజర్, డీకాల మార్క్, గంధం పిచ్చయ్య, గంధం ఏబు, గంధం అజయ్, గంధం రమేష్, కర్రా కృపాదనం,కర్రా ప్రాంచెస్ కుమార్, గంధం నరేష్ గంధం రాజేష్,డీకాల పుల్లయ్య, గంధం థానం,డీకాల నాగేష్, గంధం మున్నా, పగడాల నాగేంద్ర , గుర్రం రమేష్, కర్రా మనోహరమ్మ, గంధం నాగమ్మ, కర్రా మేరీ, డీకాల శారమ్మా,డీకాల జయమ్మ,డీకాల నయోమి,డీకాల అనూష, గంధం కుమారి, దేకాల శాంతమ్మ, దేకాల సంగీత.మరియు వైఎస్ఆర్సిపి పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## వైయస్ఆర్సీపీ కార్యకర్తకి ఆర్థిక సహాయం చేసిన గంగసాని హుస్సేన్ రెడ్డి

పామూరు మండల రిపోర్టర్ బండి రమేష్ (శుభోదయం న్యూస్): పామూరు మండలం చిలంకురూ పంచాయతీ బీసీ కాలనీ చెందిన వైఎస్ఆర్సిపి పార్టీ కార్యకర్త కంచర్ల మాలకొండయ్య (65 సంవత్సరాలు )గారికి పక్షవాతం వచ్చి ఆరోగ్య సమస్యతో బాధపడుతున్నారు అని తెలుసుకొని 5000 రూపాయలు ఆర్థిక సాయం చేసిన పామూరు మండలం వైఎస్ఆర్సిపి పార్టీ అధ్యక్షులు గంగసాని హుస్సేన్ రెడ్డి గారు, ఈ కార్యక్రమంలో పాల్గొన్న జడ్పిటిసి సభ్యులు చప్పిడి సుబ్బయ్య, గట్ల విజయ భాస్కర్ రెడ్డి, జొన్నలగడ్డ గోవిందయ్య, శ్రీరామ్ శ్రీనివాసులు గారు, మిరియం రామారావు, మితికేల బాలకృష్ణ,ఏలియజర్, ఏలిక అచ్చయ్య,పిరికిటి వెంకట నారాయణ కూకట్లపల్లి మాధవ తధితరులు పాల్గొని మీ కుటుంబానికి వైఎస్ఆర్సిపి పార్టీ అండగా ఉంటుంది అని భరోసా ఇవ్వటం జరిగింది.





## మాజీ ఎంపీ ఆదాలను కలిసిన ఎంపీపీ గంగసాని లక్ష్మీ హుస్సేన్ రెడ్డి

పామూరు మండల రిపోర్టర్ బండి రమేష్ (శుభోదయం న్యూస్): నెల్లూరు మాజీ పార్లమెంట్ సభ్యులు ఆదాల ప్రభాకర్ రెడ్డి బుధవారం సాయంత్రం నెల్లూరులోని ఆయన కార్యాలయంలో రాష్ట్ర మహిళా విభాగం జోనల్ అధ్యక్షురాలు, నెల్లూరు జిల్లా మహిళా విభాగం కమిటీ ఇంచార్జి. గంగసాని లక్ష్మీ గారు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆమె మాజీ ఎంపీ ఆదాలకు పుష్పగుచ్ఛం అందించి దుశాలువాతో ఘనంగా సత్కరించి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మహిళా విభాగం వర్కింగ్ ప్రెసిడెంట్ కాకాని పూజిత రెడ్డి గారు, జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు కాకుటూరు లక్ష్మీసునంద, పామూరు మండల వైస్సార్సీపీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గంగసాని హుస్సేన్ రెడ్డి, రామిరెడ్డి, విజయభాస్కర్ రెడ్డి, నాయబ్ రసూల్, గోవిందయ్య, మాధవ్ తదితరులు ఉన్నారు.

## మాజీ మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డిని కలిసిన ఎంపీపీ గంగసాని లక్ష్మీ హుస్సేన్ రెడ్డి




పామూరు మండల రిపోర్టర్ బండి రమేష్ (శుభోదయం న్యూస్): నెల్లూరు మాజీ మంత్రి వైయస్ఆర్సీపీ పార్టీ నెల్లూరు జిల్లా అధ్యక్షులు కాకాని గోవర్ధన్ రెడ్డి గారిని, రాష్ట్ర మహిళా విభాగం వర్కింగ్ ప్రెసిడెంట్ కాకాని పూజిత రెడ్డి గారిని,బుధవారం సాయంత్రం నెల్లూరులోని ఆయన కార్యాలయంలో రాష్ట్ర మహిళా విభాగం జోనల్ అధ్యక్షురాలు, నెల్లూరు జిల్లా మహిళా విభాగం కమిటీ ఇంచార్జి. గంగసాని లక్ష్మీ గారు మర్యాదపూర్వకంగా కలిశారు. నెల్లూరు జిల్లా అలాగే ప్రకాశం జిల్లా వైఎస్ఆర్సిపి పార్టీ బలోపేతం చేసే విధి విధానాలపై చర్చించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మహిళా విభాగం వర్కింగ్ ప్రెసిడెంట్ కాకాని పూజిత రెడ్డి గారు, జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు కాకుటూరు లక్ష్మీసునంద, పామూరు మండల వైస్సార్సీపీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గంగసాని హుస్సేన్ రెడ్డి, రామిరెడ్డి, విజయభాస్కర్ రెడ్డి, నాయబ్ రసూల్, గోవిందయ్య, మాధవ్ తదితరులు ఉన్నారు

## డ్రోన్ జాయింట్ ఇన్స్పెక్షన్ కార్యక్రమం నిర్వహించిన వ్యవసాయ అధికారి అబ్రహం లింకన్




పామూరు మండల రిపోర్టర్ బండి రమేష్ (శుభోదయం న్యూస్) : పామూరు మండలం దూబగుంట రైతు సేవ కేంద్ర పరిధిలోని కాటంవారి పల్లి గ్రామమునందు డ్రోన్ జాయింట్ ఇన్స్పెక్షన్ నిర్వహించిన మండల వ్యవసాయ అధికారి టి అబ్రహం లింకన్ ఆయన మాట్లాడుతూ డ్రోన్ వలన ఎరువులు పిచికారి మరియు వ్యవసాయ యాంత్రికరణ మెరుగుపడుతుందని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో యూనియన్ బ్యాంక్ ఫీల్డ్ ఆఫీసర్ పిబి బినశీల, మరియు కన్వీనర్ ఎస్ అల్లూరయ్య, కో కన్వీనర్ బి గోవర్ధన్ రెడ్డి, గ్రూప్ సభ్యులు గ్రామ వ్యవసాయ అధికారి పివి అనూష, పశువు సంవర్ధక సహాయకురాలు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# దివ్యాంగులకు అండగా నిలుస్తాం:

### -దివ్యాంగుల సంక్షేమ సంఘం.



నంద్యాల రిపోర్టర్/ మోహన్ (శుభోదయం న్యూస్): తెలుగుదేశం పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్.ఎం.డి. ఫిరోజ్ వార్డు పర్యటనలో, నంద్యాల 25 వ వార్డు లో నివసించే దివ్యాంగురాలు ప్రభావతి ,తనకు చక్రాల కుర్చీ ఇప్పించి,పెన్షన్ మంజూరు అయ్యేలా చూడమని కోరడం జరిగింది. ఈ విషయాన్ని తెలుగుదేశం పార్టీ పట్టణ అధ్యక్షురాలు విజయ్ గౌరీ జిల్లా దివ్యాంగుల సంక్షేమ సంఘం గౌరవ అధ్యక్షులు డాక్టర్ రవి కృష్ణ కు తెలియ చేశారు. గురువారం ఎన్ఎండి ఫిరోజ్ పుట్టినరోజు పురస్కరించుకుని నంద్యాల జిల్లా దివ్యాంగుల సంక్షేమ సంఘం తరఫున స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఫిరోజ్ చేతుల మీదుగా దివ్యాంగురాలికి చక్రాల కుర్చీ అందజేశారు. ఈ సందర్భంగా ఫిరోజ్ మాట్లాడుతూ ఆమెకు పెన్షన్ మంజూరూ అయ్యేలా చూస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నంద్యాల జిల్లా దివ్యాంగుల సంక్షేమ సంఘం గౌరవ అధ్యక్షులు డాక్టర్ రవి కృష్ణ, అధ్యక్షులు ఎం.పి.వి. రమణయ్య, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి ఎవిఆర్ ప్రసాద్, తెలుగుదేశం పార్టీ పట్టణ అధ్యక్షురాలు విజయ గౌరీ, నంద్యాల ప్రభుత్వాసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యులు వాకా శివశంకర్ యాదవ్, తెలుగుదేశం పార్టీ నాయకులు ఇమ్మడి రామకృష్ణుడు, రామయ్య తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా ఎన్ఎండి ఫిరోజ్ జన్మదిన వేడుకలు.



నంద్యాల రిపోర్టర్ / మోహన్ (శుభోదయం న్యూస్): స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు నంద్యాల టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ గారి జన్మదిన వేడుకలు వారి అభిమానులు ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా నంద్యాల మండలం , గోస్పాడు మండలం , నంద్యాల టౌన్ నుంచి అశేషంగా అభిమానులు తరలివచ్చి కేకులు కట్ చేశారు. అలాగే నంద్యాల ప్రభుత్వ ఆసుపత్రి నందు రోగులకు అన్నదాన కార్యక్రమం మరియు పండ్లు బెడ్లు మరియు హాస్పిటల్ శానిటేషన్ సిబ్బందికి చీరలు పంపిణీ చేశారు. అనంతరం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో బ్లడ్ బ్యాంకు ను ప్రారంభించారు. నిరుపేద వికలాంగురాలైన మహిళకు వీల్ చైర్ బహుకరించారు.ఈ సందర్భంగా ఫిరోజ్ మాట్లాడుతూ నాపై చూపిన ప్రజల ఆదర అభిమానాలకు రుణపడి ఉంటానని అందరికీ కృతజ్ఞత తెలిపారు.

## హెడ్ మాస్టర్ బలరామయ్యకు రాష్ట్రస్థాయి అవార్డు



బిట్రగుంట, (శుభోదయం న్యూస్): బోగోలు మండలం యస్.వి.పాలెం గ్రామానికి చెందిన అన్నంగి బలరామయ్యకు ఉపాధ్యాయ దినోత్సవసందర్భంగాఉత్తమ ఉపాధ్యాయునిగా రాష్ట్రస్థాయి అవార్డు త్రేతాయుగ్ పౌండేషన్ న్యూఢిల్లీవారు ప్రధానంచేయడం జరిగింది. వరికుంటపాడు మోడల్ స్కూల్ హెడ్ మాస్టర్ గా అంకిత బావంతో పనిచేస్తూ విద్యార్థిని విద్యార్థుల ప్రతిభనుపెంపొందే విదంగాకృషిచేస్తున్న బలరామయ్యను డిల్లీవారు గుర్తించి అవార్డ్ ప్రకటించడంపట్ల పలువురుఆయనను అభినందించచారు. ఈ సందర్భంగా స్థానికస్వచ్ఛందసంస్థ డైరక్టర్ కట్టిపల్లి సింహాద్రిరావు మాట్లాడుతూ బలరామయ్య వృత్తి పట్ల అంకితభావంతోపనిచేసేవ్యక్తి అని అటువంటివ్యక్తికి అవార్డ్ రావడం అభినందనీయం అన్నారు. అవార్డుగ్రహిత బలరామయ్య మాట్లాడుతూ అవార్డ్ వృత్తిపట్లతనబాత్యతనుమరింత పెంచిందనిఅన్నారు.

## ఆర్.ఎస్.ఆర్ లో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం



బిట్రగుంట, (శుభోదయం న్యూస్): బోగోలు మండలం కడనూతల రామిరెడ్డి సుబ్బరామిరెడ్డి ఇంజనీరింగ్ కళాశాలలో డాక్టర్ సర్వేపల్లిరాధాకృష్ణన్ జన్మదినాన్ని పురస్కరించుకొనిగురువారం ఉపాధ్యాయదినోత్సవాన్నిఘనంగా నిర్వహించినట్లు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ పివిఎన్ రెడ్డి తెలిపారు.ఈ సందర్భంగావారు మాట్లాడుతూ ఈకార్యక్రమం ఈఈఈ డిపార్ట్మెంట్ మరియు ఎన్ఎస్ఎస్ వాలంటీర్ల ఆధ్వర్యంలోనిర్వహించినట్లు తెలిపారు.కార్యక్రమంలో కళాశాల హెచ్ అండ్ ఎస్, హెచ్. ఓ. డి అయిన డాక్టర్ కె.లక్ష్మి కాలేజీ గుడ్లూరుమండలం,ఆవులవారి పాలెం గ్రామంలోని ఎంపీపీ స్కూల్లో సీనియర్ అధ్యాపకులుగా పనిచేస్తున్న శ్రీ షేక్ మీరావలిలను ఘనంగాసన్మానించారు. ఈ సందర్భంగా సన్మాన గ్రహీతలు మాట్లాడుతూ గురుపూజోత్సవ ప్రధానఉద్దేశం,గురువులకు శిష్యులకుగల సంబంధాలుగూర్చి విద్యార్థినివిద్యార్థులకు తెలియజేశారు. పైకార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ డాక్టర్ కే రాజారెడ్డి ఏవోఆర్.వి.రమణారెడ్డిఅన్ని విభాగాలు అధిపతులు, అధ్యాపకులు,అధ్యాపకేతర సిబ్బంది తోపాటు ఎన్ఎస్ఎస్ సమన్వయ కర్త ఏ.కిరణ్ కుమార్ ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, విద్యార్థులుతదితరులు పాల్గొన్నారు.

## సెయింట్ మార్క్స్ స్కూల్లో ముందస్తు ఓనమ్ ఉత్సవాలు



పామూరు, మండల రిపోర్టర్ బండి రమేష్ (శుభోదయం న్యూస్): కేరళ రాష్ట్రంలో జరుపుకునే అతిపెద్ద పండుగ 'ఓనం' ఇది ఆంధ్రప్రదేశ్ జరుపుకునే సంక్రాంతి పండుగ లాంటిది.ఓనం పండుగ సందర్భంగా విద్యార్థులు కేరళ రాష్ట్ర సంస్కృతిని కన్నుల కట్టినట్టుగా ప్రదర్శించారు ప్రిన్సిపాల్ యం.జయకుమార్ గారుమాట్లాడుతూ బలి చక్రవర్తి వామనావతారంలో విష్ణుమూర్తి మూడు అడుగుల స్థలం అడిగిన పురాణ కథను వివరించారు.మన రాష్ట్రంలో పాటు కేరళ సంస్కృతిని కూడా విద్యార్థులకు వివరించారు. ఇక్కడ ఎంతోమంది కేరళ టీచర్స్ ఉన్నారని వారందరికీ ఓనం పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ ఉత్సవంలో విద్యార్థులు ఉపాధ్యాయులు ఉత్సాహంగా పాల్గొన్నారు

# సమాజ సేవలో గురువుల పాత్ర మరువలేనిది

గుంతకల్లు ప్రతినిధి - పల్లె రామాంజనేయులు సెప్టెంబర్ 5 (శుభోదయం న్యూస్): సమాజంలో గురువుల పాత్ర మరువలేనిదని శ్రీ శంకరానందగిరిడిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ గోపాల్ పేర్కొన్నారు గురువారం శ్రీ శంకరనందగిరి కళాశాలలో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ సమాజానికి దిక్సూచి గురువులని ,వారు చూపించిన మార్గంలో పయనించాలని శ్రీ శంకరానందగిరి స్వామి డిగ్రీ కళాశాల డైరెక్టర్ పి .గోపాల్, ప్రిన్సిపల్ ఆర్. సురేష్ బాబు అన్నారు. గురువారం స్థానిక శ్రీ శంకరానందగిరి స్వామి డిగ్రీ కళాశాలలో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు . డైరెక్టర్ .ప్రిన్సిపాల్, అధ్యాపకులు, విద్యార్థులు సర్వేపల్లి రాధాకృష్ణ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు .ఈ సందర్భంగా డైరెక్టర్ పి గోపాల్ మాట్లాడుతూ జాతి నిర్మాణంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకమన్నారు. సమాజంలో ఉపాధ్యాయ వృత్తి ఎంతో గొప్పదని, సర్వేపల్లి రాధాకృష్ణ మహోన్నత వ్యక్తి అని కొనియాడారు .ప్రతి ఒక్కరి భవిష్యత్తును తీర్చిదిద్దే ప్రదాతలు ఉపాధ్యాయులని, తల్లిదండ్రి తర్వాత స్థానం ఉపాధ్యాయునికే ఇచ్చారని కొనియాడారు. సమాజానికి శాస్త్రవేత్తలు ,మేధావులు, సంఘసంస్కర్తలు ను అందించిన ఘనత ఒక ఉపాధ్యాయుడిదే అని అన్నారు. ప్రతి ఉపాధ్యాయుడు విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకొని వారి అభ్యున్నతికి పాటుపడాలని ఆయన తెలిపారు .భవిష్యత్ తరాన్ని తీర్చిదిద్దే బాధ్యత గురువులందరిదని ప్రతి గురువు బాధ్యతతో పని చేయాలని ప్రిన్సిపల్




డాక్టర్ ఆర్ సురేష్ బాబు అన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు టి. వెంకటరమణ ,బి.క్రిష్ణయ్య, డాక్టర్ పి గోపి, డాక్టర్ కె నటరాజ్ , కురుపాటి రాకేష్ ,డాక్టర్ వరప్రసాద్, డాక్టర్ అమీర్, వెంకటసుబ్బమ్మ ,వైశాలి, శివయ్య , విద్యార్థులు పాల్గొన్నారు.

# విజిలెన్స్ అండ్ ఇన్ఫోర్స్మెంట్ అధికారుల ఆకస్మిక తనిఖీ

దోర్నాల మండల రిపోర్టర్ ఆవులయ్య ( శుభోదయం న్యూస్ ): ప్రకాశం జిల్లా దోర్నాల మండలంఈ రోజు అనగా 04.09.2025 న దోర్నాల మండలం లో విజిలన్స్ %డ% ఎన్ఫోర్స్మెంట్ అడిషనల్ %వాజూ% గారైన కొల్లి శ్రీనివాసరావు గారి ఆదేశాల మేరకు విజిలన్స్ %డ%ఎన్ఫోర్స్మెంట్ అధికారులు ప్రకాశం జిల్లా దోర్నాల లోని 6 ఎరువుల షాపు లపై తనిఖీ నిర్వహించారు. ఇందులో భాగంగా షాపుల యొక్క లైసెన్స్ లు, రికార్డ్స్, స్టాక్ ను పరిశీలించి 3 షాపు లలో డీలర్స్



స్టాక్ నిల్వలను సరిగా నిర్వహించనందుకు 35.700 మెట్రిక్ టన్నుల ఎరువులు వాటి విలువ 9,84,415/- అమ్మకాలు నిలుపుదల చేసి షాపు యజమానులకు నోటీసులు ఇవ్వడం జరిగింది. మరియు షాపు డీలర్స్ రికార్డు లు సరిగా నిర్వహించావాసినాదిగా మరియు స్టాకు నిల్వలను సరైన వరుస క్రమం లో అమర్చుకోవలసినది గా ఆదేశించి నారు. అలాగే రైతులకు ఎరువులను సక్రమంగా అందుబాటులో ఉంచాలని కోరినారు. ఈ తనిఖీ లో విజిలన్స్ %డ%ఎన్ఫోర్స్మెంట్ %జ×% గారైన %చీూా% అపర్ణ గారు, తహసీల్దార్ %ఖూ% పాల్ గారు, మండల వ్యవసాయ అధికారి డి జవహర్ లాల్ నాయక్, అసిస్టెంట్ జియాలాజిస్ట్ %చీ%. అనిత మరియు కానిస్టేబుల్ సురేష్ గారు పాల్గొన్నారు.

# సూపర్ సిక్స్ - సూపర్ హిట్ ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ

బాపట్ల జిల్లా, (శుభోదయం న్యూస్) : కార్యక్రమంలో భాగంగా సూపర్ సిక్స్ హామీల్లో కీలక పథకమైన స్త్రీశక్తి పథకాన్ని విజయవంతంగా అమలు చేసి, మహిళలకు ఆర్థిక భరోసాను చేకూర్చిన కూటమి ప్రభుత్వానికి,ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడు కి కృతజ్ఞతలు తెలిపేందుకు బాపట్ల పట్టణంలోని పాత బస్టాండ్ వద్ద నుండి పిట్టలవానిపాలెం వరకు ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు ఆర్టీసీ బస్సులో ప్రయాణించారు. ఆర్టీసీ బస్సులో మహిళలతో ఉచిత బస్సు ప్రయాణం గురించి ముచ్చటించారు. అనంతరం పిట్టలవానిపాలెం గ్రామంలో స్త్రీ శక్తి విజయోత్సవ ర్యాలీ నిర్వహించి పిట్టలవానిపాలెం సెంటర్ వద్ద “సూపర్ సిక్స్ - సూపర్ హిట్” భారీ బహిరంగ సభలో ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు ప్రసంగించారు. ఈ సంధర్భంగా ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు మాట్లాడుతూ :-కూటమి ప్రభుత్వం మహిళల ఆర్థికాభివృద్ధి కోసం నిబద్ధతతో పని చేస్తోందని తెలిపారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధికారంలోకి వచ్చిన ఏడాదిలోనే మహిళల అభ్యున్నతి కోసం అనేక సంక్షేమ,అభివృద్ధి పథకాలను ప్రవేశపెట్టారని అన్నారు. ఆర్టీసీ బస్సులో మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించడంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చారిత్రాత్మక నిర్ణయం తీసుకున్నారని అన్నారు. సూపర్ సిక్స్ పథకాలు మహిళల అభ్యున్నతిలో అద్భుత ఫలితాలు ఇచాయని అన్నారు. తెలుగుదేశం పార్టీ మహిళల పక్షపాతి అన్న దానికి నిదర్శనం స్త్రీశక్తి పథకం. స్త్రీ శక్తి పథకం ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా అక్కచెల్లెమ్మలు ఉచిత బస్సు ప్రయాణం చేస్తూ ఆర్థికంగా వెసులుబాటు అందుకుంటున్నారని అన్నారు . మహిళాలోకం స్త్రీశక్తి పథకానికి నీరాజనాలు పలుకుతోందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా స్త్రీ శక్తి విజయోత్సవ సభలకు మహిళలు భారీ సంఖ్యలో తరలిరావడమే ఇందుకు నిదర్శనం. ఉచిత బస్సు ప్రయాణంపై మహిళలు చాలా ఆనందంగా ఉన్నారని అన్నారు. సూపర్ సిక్స్ అని చెప్పి , సూపర్ హిట్ చేసి చూపించామని అన్నారు.




తల్లికి వందనం - ఎంత మంది పిల్లలు ఉంటే అంత మందికి 15 వేలు ఇస్తూ పిల్లల విద్యకు అండగా నిలిచారాని, దీపం పథకం క్రింద - ప్రతి కుటుంబానికి మూడు ఉచిత గ్యాస్ సిలిండర్లు ఇస్తున్నామని అన్నారు.మహిళా సాధికారత, స్వావలంబనకే తెలుగుదేశం పార్టీ ప్రాధాన్యత ఇస్తుందని మహిళలకు అవకాశాలు ఇస్తే అద్భుతాలు చేస్తారని అన్నారు.అదే నమ్మకంతో సీఎం చంద్రబాబు సూపర్ సిక్స్ పథకాలను అమలు చేస్తున్నారని మ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు తెలియజేసారు.

# ప్రాంతీయ మహాసభలు జయప్రదం చేయాలి

దోర్నాల మండలం రిపోర్టర్ ఆవులయ్య (శుభోదయం న్యూస్): ప్రకాశం జిల్లా దోర్నాల మండలం ఈనెల అనగా సెప్టెంబర్ 20వ తేదీన పెద్ద దోర్నాల్లో ప్రాంతీయ మహాసభలు నిర్వహించనున్నట్లు, మహాసభలు జయప్రదం చేయవలసిందిగా కోరుతూ రైతు సంఘం జిల్లా నాయకులు దగ్గుపాటి సోమయ్య తెలిపారు. రైతు సంఘం కార్యకర్తలతో కలిపి మహాసభల కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పశ్చిమ ప్రకాశంలో అత్యంత తీవ్రమైన వెనుకబడిన ప్రాంతం మార్కాపురం రెవిన్యూ డివిజన్




అన్నారు. జిల్లాలో మొట్టమొదటిగా కరువుకు గురి అవుతున్న ప్రాంతం ఎర్రగొండపాలెం నియోజకవర్గమని, నిరంతరం కరువు కాటకాలతో రైతులు అప్పులకు గురి అవుతున్నారు అన్నారు. వెలిగొండ ప్రాజెక్టు త్వరగా పూర్తి చేయాలని, వచ్చే వరద సీజన్ నాటికి నీటిని విడుదల చేయాలని, వెలుగొండ నిర్వాసితులకు ఆర్ఎన్ఆర్ ప్యాకేజీ చెల్లించాలని, మార్కాపురం జిల్లా ఏర్పాటును త్వరగా ప్రకటించాలని కోరుతూ పెద్దోర్నాల్లో రైతు సంఘం ప్రాంతీయ మహాసభలు నిర్వహించినట్లు వారు తెలిపారు. ఈ మహాసభలలో గత కార్యక్రమాలను సమీక్షించుకొని భవిష్యత్తు ఆందోళన పోరాటాలు నిర్వహించేందుకు ప్రణాళికలు రూపొందించుకున్న అనంతరం నూతన ప్రాంతీయ కమిటీ ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఈ మహాసభలకు అధిక సంఖ్యలో రైతులు పాల్గొని జయప్రదం చేయాలని వారు విజ్ఞప్తి చేశారు. ఈ మహాసభలకు రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె ప్రభాకర్ రెడ్డి పాల్గొననున్నట్లు తెలియజేశారు. కరపత్రం ఆవిష్కరించిన వారిలో రైతు సంఘం నాయకులు దుగ్గెంపూడి తిరుపతిరెడ్డి, గంగిరెడ్డి రాజశేఖర్ రెడ్డి, వెన్న మల్లారెడ్డి, వ్యవసాయ కార్మిక సంఘం మండల నాయకులు గోదా దావీదు తదితరులు పాల్గొన్నారు

# జనప్రియ ఆర్ఎంహెచ్ వీఏఆర్ యూత్ గ్రూప్ ఘనంగా గణేష్ నిమజ్జనోత్సవం







హైదరాబాద్, సెప్టెంబర్ 2025, (శుభోదయం న్యూస్) :

జనప్రియ ఆర్ఎంహెచ్ వీఏఆర్యూత్ గ్రూప్ ఆధ్వర్యంలో గణేష్ నిమజ్జనోత్సవం అద్భుతంగా, ఆధ్యాత్మికంగా, సాంస్కృతిక రీతిలో ఘనంగా జరిగింది. భక్తుల దృష్టిని ఆకర్షించిన ప్రధాన ఆకర్షణ అశ్వబండి (గుర్రాల బండి)పై విరాజిల్లిన వినాయకుడు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ప్యాడ్ బ్యాండ్ ప్రదర్శనతో యువత భారీగా డ్యాన్స్ చేసి వాతావరణాన్ని ఉత్సాహభరితంగా మార్చారు. అలాగే కేరళ సంప్రదాయ నృత్య ప్రదర్శన అందరినీ ఆకట్టుకుంది. వీధులు గణపతి బప్పా మోర్యా నినాదాలతో మార్మోగాయి.భక్తులందరూ కుటుంబసభ్యులతో కలిసి నృత్యాలు చేస్తూ, భక్తి శ్రద్ధలతో నిమజ్జనోత్సవంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన బీజేపీ, బి ఆర్ ఎస్, కాంగ్రెస్ పార్టీల స్థానిక నాయకులకు యూత్ గ్రూప్ తరఫున ఘనంగా సలామనం నిర్వహించారు.వెలుగులు, సంగీతం, నృత్యాలు, భక్తి వాతావరణం కలిసిన ఈ గణేష్ నిమజ్జనోత్సవం ఈ ఏడాది అత్యంత జ్ఞాపకాలతో నిలిచిపోయే వేడుకగా మారింది.





# బాపట్ల ఉమెన్స్ ఇంజనీరింగ్ కళాశాలలో ఘనంగా గురుపూజోత్సవం

బాపట్ల జిల్లా, (శుభోదయం న్యూస్) : భారత మాజీ రాష్ట్రపతి సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని పురష్కరించుకొని బాపట్ల ఎడ్యుకేషన్ సొసైటీ యాజమాన్యం ఆదేశాలమేరకు గురువారం బాపట్ల ఉమేన్స్ ఇంజనీరింగ్ కళాశాలలో ఉపాధ్యాయ దినోత్సవం ఘనంగా నిర్వహించారు.బాపట్ల ఉమేన్స్ ఇంజనీరింగ్ కళాశాలలో ప్రిన్సిపాల్ డాక్టర్ శ్రీనివాసరావు రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. అనంతరం కేక్ కటింగ్ చేశారు. ఈ కార్యక్రమం లో కళాశాల వైస్ ప్రిన్సిపల్ ఐ.హరిత,స్టాఫ్, జీ వెంకటేశ్వరి,. బి మహాలక్ష్మి, ఇతర స్టాఫ్ నాన్ టీచింగ్ స్టాఫ్, విద్యార్థినిలు పాల్గొన్నారు.

# గాండ్ల కులస్తుల ఆధ్వర్యంలో మహా అన్నదాన కార్యక్రమం.



బీర్కూర్, మండలం రిపోర్టర్ (శుభోదయం న్యూస్):కామారెడ్డి జిల్లా బీర్కూర్ పట్టణ కేంద్రం లో శ్రీ ఉమామహేశ్వర గణేష్ మండలి గాండ్ల సంఘం బీర్కూర్ ఆధ్వర్యంలో మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఆఖరి రోజు కావడంతో హ విగ్నేశ్వరునికి ప్రత్యేక పూజలు చేసిన అనంతరం ఈ కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో గాండ్ల సంఘం అధ్యక్షులు సంతోష్ కుమార్ ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ గణేష్ కమిటీ అధ్యక్షులు సతీష్ తదితర కులసభ్యులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయులకు ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపిన....

# వైయస్సార్సీపి జిల్లా ఉపాధ్యక్షురాలు నైరుతి రెడ్డి

గుంతకల్లు ప్రతినిధి - పల్లె రామాంజనేయులు సెప్టెంబర్ 5 (శుభోదయం న్యూస్): గురువులు లేనిదే ప్రపంచ శూన్యమని గురుదేవో మహేశ్వర అని శాస్త్రాలు కూడా గురువు విలువను తెలియజేస్తున్నాయని అలాంటి ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా ఉపాధ్యాయులందరికీ వైఎస్ఆర్సిపి జిల్లా ఉపాధ్యక్షురాలు నైరుతి రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు ఈ ప్రపంచానికి దిక్సూచి వంటి వాడు గురువు అని రాజు కూడా ఒక గురుకు శిష్యుడైన అంతటి మహత్తర గొప్ప వృత్తి ఉపాధ్యాయ వృత్తి అని ఆమె కొనియాడారు గురువులు చెప్పిన బాటలో విద్యార్థులు ఆచరించి ఉన్నతస్థానాలు చేరుకోవాలని ఆమె ఆకాంక్షించారు.



# మండల పరిషత్ సర్వసభ్య సమావేశం

దోర్నాల, మండల రిపోర్టర్ - ఆవులయ్య (శుభోదయం న్యూస్): ప్రకాశం జిల్లా దోర్నాల మండలంలో మండల పరిషత్ సర్వసభ్య సమావేశం గురువారం జరిగింది. మండల పరిషత్ కార్యాలయం వద్ద వైస్ ఎంపీపీ దర్శనం నాగయ్య అధ్యక్షతన ఎంపీడీఓ నాసర్ రెడ్డి ఆధ్వర్యంలో సమావేశం జరుగగా.. వివిధ శాఖల అధికారులు హాజరై




తమ శాఖల నివేదికలను చదివి వినిపించారు. ఈ కార్యక్రమంలో మండలంలోని పలువురు ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# బీసీ కాలనీ లో వినాయకుడు నిమజ్జన కార్యక్రమం.

దోర్నాల మండలం రిపోర్టర్ ఆవులయ్య (శుభోదయం న్యూస్): ప్రకాశం జిల్లా పెద్ద దోర్నాల మండలం అయినముక్కల గ్రామం బీసీ కాలనీలో గణేష్ నవరాత్రుల సందర్భంగా తొమ్మిది రోజులు నిత్యం పూజనందుకున్న గణనాథుడు. గణనాథుడికి గ్రామ పురోహితుడు కాకర్ల లక్ష్మి ప్రసాద్ శర్మ వేదమంత్రాలతో ప్రత్యేక పూజలు మహిళలు నిర్వహించారు. అయిన ముక్కల గ్రామం పురవీధుల్లో తాల మేళాలతో డప్పులతో టపాసులు కాల్చుకుంటూ యువకులు నృత్యాలు చేసుకుంటూ అంగరంగ వైభవంగా గ్రామోత్సవము జరిగింది. గంటవాని పల్లె చెరువులో గణనాథుని నిమజ్జనం చేశారు. ఈ కార్యక్రమంలో యువకులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# బ్యాంక్ మేనేజర్ సేవలు మరువలేనివి

జుక్కల్ ఆర్ సి ప్రతినిధి, సెప్టెంబర్ 4 (శుభోదయం న్యూస్): కామారెడ్డి జిల్లా మద్నూర్ మండలంలోని పెద్ద ఎక్లారా నుండి జుక్కల్ బదిలీపై వెళ్లిన బ్యాంక్ అధికారులకు సన్మానం పెద్ద ఎక్లరా గ్రామంలో గల తెలంగాణ గ్రామీణ బ్యాంక్ నందు బ్రాంచ్ మేనేజర్ గా విధులు నిర్వహిస్తున్న శ్రీకాంత్ మరియు ఫీల్డ్ ఆఫీసర్ గణేష్ బదిలీపై వెళ్లడం జరిగింది. గత కొన్ని సంవత్సరాలుగా వారు చేసిన సేవకు గుర్తుగా నేడు గ్రామ పెద్దల సమక్షంలో సన్మానం చేయడం జరిగింది కార్యక్రమంలో పిఏసిఎస్ మాజీ చైర్మన్ పండిత్ రావు పటేల్ ,మాజీ ఎంపీటీసీ శంకర్ పటేల్ ,నాయకులు సుధాకర్ పటేల్ ,మెరిగె వార్ పండరి, మారుతి పటేల్ ,శంకరప్ప పాల్గొన్నారు.



# మత్తు పదార్థాల వల్ల శారీరక, మానసిక రుగ్మతలు తలెత్తుతాయి

## మత్తు పదార్థాల వినియోగం వల్ల కలిగే నష్టాలపై అవగాహన సదస్సులో పడమట హెడ్ కానిస్టేబుల్ కోటేశ్వరమ్మ







ఎన్టీఆర్ జిల్లా విజయవాడ (శుభోదయం న్యూస్): గురువారం నవజీవన్ బాల భవన్ ఆధ్వర్యంలో విజయవాడ పడమటలోని వలూరు సరోజినీదేవి నగరపాలక ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు మత్తు పదార్థాల వినియోగం వల్ల కలిగే నష్టాలపై అవగాహన సదస్సుని స్క్రీన్ ప్రొజెక్టర్ ద్వారా ఏర్పాటు చేశారు.

ఈ కార్యక్రమంలో నవజీవన్ బాల భవన్ ప్రోగ్రాం మేనేజర్ గోళ్ళమూడి శేఖర్ బాబు మాట్లాడుతూ మత్తు పదార్థాలు తీసుకోవడం కేవలం మీ భవిష్యత్తు ను మాత్రమే కాదు, మీ కుటుంబ సభ్యుల భవిష్యత్తును కుడా ప్రమాదం లోకి నెట్టుతుంది. మత్తుపదార్థాలైన ఆల్కహాల్, పొగాకు, గంజాయి లాంటివాటి వినియోగం వల్ల శారీరక, మానసిక రుగ్మతలు తలెత్తుతాయన్నారు. ముఖ్యంగా యువత వాటి పట్ల జాగ్రత్తగా ఉండాలన్నారు. ఈ అవగాహనా కార్యక్రమాన్ని స్క్రీన్ ప్రొజెక్టర్ ద్వారా వివరించారు.అనంతరం పడమట పోలీస్ స్టేషన్ నుండి హెడ్ కానిస్టేబుల్ పి కోటేశ్వరమ్మ మాట్లాడుతూ మత్తు పదార్థాలకు అలవాటు పడితే భవిష్యత్తు నాశనమవుతుందన్నారు, మొదట్లో సరదాగా తీసుకునే మత్తపదార్థాలు క్రమేపీ నియంత్రణ కోల్పోయి మత్తుకు బానిసలు అవుతారనిన్నారు అని, చెడు అలవాట్లు అనేవి ఒకరు నుంచి ఒకరు అలవాటు పడి తీవ్ర ప్రమాదస్థాయికి చేరుకుంటరని, క్యేన్సర్, మరియు ఇతర ప్రమాదకరమైన ఆరోగ్య సమస్యలు తలెత్తుతాయని స్నేహితులు కానీ మరి ఏ ఇతర వ్యక్తులు కానీ మాదక ద్రవ్యాలపై ప్రలోభపెడితే కచ్చితంగా వద్దు అని చెప్పాలని, మత్తు పధార్థాలతో బ్రతుకు దుర్భరం చేసుకోవద్దు అని అన్నారు.

అనంతరం నవజీవన్ బాల భవన్ జోనల్ కోఆర్డినేటర్ జాకబ్ రాజు, నజ్మా, కే ప్రియాంక మాట్లాడుతూ మత్తుపదార్థాల వలన ఆరోగ్యం క్షీణించడంతో పాటు సామాజికంగా, ఆర్థికంగా నష్టపోయి కుటుంబ సత్సంబంధాలను కోల్పోతామని తెలిపారు. సరి అయిన అవగాహన లేక మాదకద్రవ్యాలకు బానిసలవుతున్న వారు ఎక్కువ మంది వున్నారని, ముందుగానే సరి అయిన అవగాహన పెంచుకొని జీవితాలను చక్క దిద్దికోవాలని అన్నారు.

అనంతరం నీతోడు మానసిక వికాస కేంద్రం జోనల్ కోర్డినేటర్ జ్యోతి చంద్రిక మాట్లాడుతూ విద్యార్థి దశలో విద్యార్థులు ఒక్కసారి ధూమపానం, మద్యం సేవించడం, గంజాయి, గుట్కా వంటి మత్తు పదార్థాలకు అలవాటు పడితే ఏకాగ్రతను కోల్పోయి మానసికంగా కృంగిపోవడం జరుగుతుందనిన్నారు. అది నేర ప్రవృత్తివైపు కూడా ప్రేరేపిస్తుందని అని అన్నారు ఈ మాదక ద్రవ్యాలకు అలవాటు పడిన బాలలను మరియు యువత ను డీ-ఎడిక్షన్ చికిత్స ద్వారా సాధారణ స్థితికి తీసుకొనిరావచ్చు అని ఈ చికిత్స అందించేందుకు 'నవజీవన్ బాల భవన్ సంస్థ వారు నూజివీడు లో బోస్కో డీ-ఎడిక్షన్ సెంటర్ ఏర్పాటు చేసింది అని ఈ లాంటి సమస్యల తో ఉన్నవిద్యార్థులకు మరియు యువతకు నూజివీడు మండలం పొలసానపల్లి లో ఏర్పాటు చేసిన " బోస్కో డీ అడిక్షన్ కేంద్రాన్ని" ఉచితంగా సంప్రదించవచ్చు అని సంప్రదించవలసిన ఫోన్ నంబర్ 9490492020 అని అన్నారు.

అనంతరం వలూరు సరోజినీ దేవి నగర పాలక ఉన్నత పాఠశాల ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు వెంకటేశ్వరావు మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమాల వలన విద్యార్థులకు ఎంతో ఉపయోగ పడుతుందని, ప్రతి విద్యార్థి మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని అన్నారు ఈ అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన నవజీవన్ బాల భవన్ వారికీ కృతజ్ఞతలు తెలియజేసారు.

ఈ కార్యక్రమములో పాఠశాల ఉపాధ్యాయులు రోజీ, ప్రసన్న, సరోజినీ, మరియు విద్యార్థులు పాల్గొన్నారు.



**బిజెపి మండల కార్యదర్శి అయినా సునీల్ కుమార్ ఆరోగ్య పరిస్థితి నీ అడిగి తెలుసుకున్న మండల అధ్యక్షులు రావుల జానకి రావు**

మంగపేట,మండల రిపోర్టర్- తులసి( శుభోదయం న్యూస్ ): భారతీయ జనతా పార్టీ నరసాపురం బోర్ గ్రామం లోని బిజెపి మండల కార్యదర్శి కావేరి సునీల్ కుమార్ కు ఆరోగ్యం బాగులేదని తెలుసుకున్న మంగపేట మండల అధ్యక్షులు రావుల జానకిరావు.ఏటూరు నాగారం ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న సునీల్ కుమార్ వద్దకు వెళ్లి వారిని కలిసి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని వారికి మనోధైర్యం చెబుతూ.... అక్కడ ఉన్న వైద్యులను ప్రత్యక్షంగా కలిసి వారి ఆరోగ్య పరిస్థితి గురించి ఆరా తీశారు.వారికి మెరుగైన వైద్యం అందించాలని డాక్టర్ గారిని అడిగారు.. అక్కడ అనారోగ్యంతో ఉన్న సునీల్ కుమార్ పాలు పండ్లు వారికి కావలసినవి అందించారు... భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు రావుల జానకి రావు సీనియర్ నాయకులు బడే జగన్మోహన్ వారిని కలిసి పరామర్శించారు

## రేషన్ డీలర్ నాయకుల ముందస్తు అరెస్ట్ చేయడం సిగ్గుచేటు



బీర్కూర్,మండలం రిపోర్టర్ (శుభోదయం న్యూస్):కామారెడ్డి జిల్లా రేషన్ డీలర్ల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు నాగం సురేందర్ , గౌరవ అధ్యక్షులు గౌరిశెట్టి రాజు లను ముందస్తు అరెస్టు చేయడం తగదని బీర్కూరు మండల రేషన్ డీలర్లు ఆరోపించారు. గురువారం బీర్కూర్లో వారు ధర్నా చేసి మాట్లాడారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు రాజశంకర్ మాట్లాడుతూ ...రేషన్ డీలర్ జిల్లా నాయకులను ముందస్తు అరెస్టు చేయడం తగదన్నారు. తమ సమస్యలను సీఎం రేవంత్ రెడ్డికి విన్నవించేందుకు వెళ్లకుండా తమ రేషన్ డీలర్ నాయకులను అరెస్టు చేయడాన్ని ఖండిస్తున్నామన్నారు. రేషన్ డీలర్ ల ఐదు నెలల కమిషన్ వెంటనే చెల్లించాలన్నారు . ఐదు నెలల నుంచి కమిషన్ రాకపోవడంతో గ్రామీణ ప్రాంత రేషన్ డీలర్లు ఆందోళన చెందుతున్న రు అన్నారు . అప్పు చేసి షాప్ రెంటు, కరెంటు బిల్లులు, హమాలీలా ఖర్చులు కట్టుకోవలసి వస్తుందన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం తమ మేనిఫెస్టోలో డీలర్లకు ఇచ్చిన 300 రూపాయల కమిషన్ అలాగే 5000 రూపాయల గౌరవ వేతనం హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు .ధర్నాలో బీర్కూర్ రేషన్ డీలర్ల సంఘం మండల అధ్యక్షులు రాజా శంకర్ , విఠల్, నర్సింలు, సాయిలు, రాజులు, నాగరాజు, నారాయణ, శివకుమార్, పోశెట్టి, శివరాజ్, సుధీర్, బాల్రాజ్, కవిత పాల్గొన్నారు.

# సెప్టెంబర్ 8 న ములుగు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ముట్టడికి మాలమహానాడు పిలుపు

మంగపేట,మండల రిపోర్టర్- తులసి( శుభోదయం న్యూస్ ):ములుగు జిల్లా మాల సోదర సోదరీమణులు అందరూ ములుగు ఎమ్మెల్యే కార్యాలయం ముట్టడించాలని పిలుపునిచ్చిన ములుగు జిల్లా తెలంగాణ మాలమహానాడు అధ్యక్షుడు కర్రి శామ్ బాబుతెలంగాణ ఎమ్మెల్యే కార్యాలయం ముట్టడించాలని పిలుపునిచ్చిన నేపథ్యంలో

ములుగు జిల్లా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలన్నీ ముట్టడించడానికి జిల్లాలో మాలలు అందరూ కదిలి రావాలి

రోస్టర్ విధానంలో మాలలకు తీవ్ర అన్యాయం జరుగుతోంది

రోస్టర్ పాయింట్ 22 నుండి 16 కి తగ్గించాలి

గో నంబర్ 99 ని తక్షణమే సవరించాలి

మాలల ఉనికికి ప్రమాదంగా మారిన జీవో 99 ప్రతులను క్యాంప్ కార్యాలయం ముందు కాల్చివేయండిలి

అసెంబ్లీలో ఎందుకు మాలలకు జరుగుతున్న అన్యాయం పై మాల ఏం మంత్రులు ఎమ్మెల్యేలు ఎందుకుమాట్లాడరు

మాల దాని అనుబంధ కులాల విద్యార్థులు విద్యా, ఉద్యోగ సీట్లల్లో తీవ్రంగా అన్యాయానికి గురవుతున్నారు

యస్సీ వర్గీకరణ, గో 99 పాపం లో అందరి ఎమ్మెల్యే ల భాగస్వామ్యం ఉంది అందుకే ముట్టడి

గో 99 సవరించే వరకు పోరాటం ఆగదు

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి మాలల పట్ల సవతి తల్లి ప్రేమ చూపిస్తున్నాడు మాలల పై కుట్రలు చేస్తే పాతాళంలోకి తొక్కుతాం, ఖబర్దార్ తెలంగాణ రాష్ట్ర మాలమహానాడు ఇచ్చిన పిలుపుమేరకు ములుగు జిల్లాలో ఉన్న మాల సోదరీ సోదరులందరూ ప్రతి మండలం ప్రతి గ్రామాల నుంచి పెద్ద ఎత్తున తరలివచ్చి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలానికి ముట్టడిగా రావాల్సిందిగా తెలంగాణ మాల మహానాడు జిల్లా అధ్యక్షులు కర్రీ శాంబాబు పిలుపునిచ్చారు

జిల్లా అధ్యక్షులు కర్రి శ్యాంబాబు మాట్లాడుతూ

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాలలపట్ల సవతి తల్లి ప్రేమను చూపిస్తూ అణిచివేస్తున్న తీరు దురదృష్టకరం అని అన్నారు. దళితుల మధ్య వర్గీకరణ చేసి వాళ్లకు తీరని అన్యాయం చేశారు, అంతేకాకుండా జీవో నెంబర్ 99 తీసుకువచ్చి మాల విద్యార్థుల భవిష్యత్తును నాశనం చేశారని వాపోయారు, రోస్టర్ పాయింట్ 22 నుండి 1పాయింట్ కు తగ్గించాలని ఆ విధంగా జీవోను సవరించాలని డిమాండ్ చేశారు, ఈ విషయం పట్ల మాల ప్రజాపతినిధులు అసెంబ్లీలో చర్చించాలని కోరారు, మాలల పట్ల రాష్ట్ర ప్రభుత్వం మొండి వైఖరిని నిరసిస్తూ సెప్టెంబర్ 8వ తారీఖున 119 ములుగు నియోజకవర్గాలలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయన్నీ ముట్టడిస్తున్నామని ప్రకటించారు. క్యాంపు కార్యాలయాల ముట్టడికి మాల సోదరులు పెద్ద ఎత్తున పాల్గొనాలని



పిలుపునిచ్చారు. అదేవిధంగా జీవో నెంబర్ 99 ప్రతులను దగ్ధం చేయాలని కోరారు. మాలల అస్తిత్వాన్ని దెబ్బతీయాలని ఎవరు చూసినా ఎన్ని కుట్రలు చేసినా వారిని పాతాళంలోకి తొక్కి వేస్తామని హెచ్చరించారు

## ఉప్పేరు జడ్పీ హెచ్ ఎస్ హై స్కూల్ లో మధ్యాహ్న భోజనంలో బల్లి



గద్వాల్, జిల్లా ప్రతినిధి -రమేష్(శుభోదయం న్యూస్) : గద్వాల నియోజకవర్గం ధరూరు మండలంలోని ఉప్పేరు గ్రామంలోని జడ్పిహెచ్ఎస్ పాఠశాలలో విద్యార్థులకు వండిన మధ్యాహ్న భోజనంలో బల్లి పడింది. కూరలో బల్లిని గుర్తించిన విద్యార్థులు భోజనంను పారాబోసి ఆందోళన చేసారు. గతంలోనూ అన్నంలో పురుగులు వచ్చిన విషయాన్ని ఉపాధ్యాయుల దృష్టికి తీసుకెళ్లామని విద్యార్థి తెలిపారు అయినా పట్టించుకోవడంలేదని తెలిపారు. ఇలాంటి భోజనం ఎలా తినగలమని ప్రశ్నిస్తూ ఉన్నత అధికారులు స్పందించి నాణ్యమైన భోజన పెట్టాలని విద్యార్థులు కోరారు.

# సర్వేపల్లి రాధాకృష్ణన్ విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన మాజీ జడ్పీటీసీ బాసు శ్యామల

గద్వాల్, జిల్లా ప్రతినిధి - రమేష్ (శుభోదయం న్యూస్) : గురువారం గట్టు మండలం మాచర్ల గ్రామంలో జిల్లా ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఆవరణలో సర్వేపల్లి రాధాకృష్ణన్ విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరయ్యారు... అనంతరం ,బాసు శ్యామల ను ఉపాధ్యాయులు శాలువతో ఘనంగా సత్కరించారు.. అంతక ముందు,సభ వేదికపై సరస్వతి మాత,డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్, డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ చిత్రపటాలకు పూలమాల వేసి నివాళులర్పించారు.

ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ భారతదేశానికి రాష్ట్రపతిగా పనిచేసిన భారతీయ రాజకీయవేత్త,తత్వవేత్త,రాజనీతిజ్ఞుడు రాధాకృష్ణన్ అని బాసు శ్యామల కొనియాడారు.ఉపాధ్యాయ వృత్తికి ఆయన గుర్తింపు తెచ్చారన్నారు.విద్యారంగానికి ఆయన అందించిన సేవలను గుర్తించి సెప్టెంబరు 5న ఉపాధ్యాయ దినోత్సవం నిర్వహిస్తున్నట్లు చెప్పారు.ఉపాధ్యాయుడిగా పనిచేసిన సర్వేపల్లి రాధాకృష్ణన్ రాష్ట్రపతి, రెండుమార్లు ఉపరాష్ట్రపతి అయ్యారన్నారు.అలాంటి మహా గొప్పవ్యక్తి విగ్రహాన్ని పూర్వవిద్యార్థి బల్గెర నారాయణ రెడ్డి గారు ఏర్పాటు చేయించడం చాలా సంతోషకరంగా.ఉందన్నారు,అలానే ప్రతి ఒక్క పూర్వ విద్యార్థులు తమ గ్రామ పాఠశాలను అభివృద్ధి చేయాలని.సూచించారు.విద్యార్థులు సర్వేపల్లి రాధాకృష్ణ ను ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ నారాయణ రెడ్డి,నూర్ పాషా,బాసు గోపాల్,ఎస్.కృష్ణ,సామెలు,ఏసన్న,రజిని బాబు,కంగారు తిమ్మప్ప,వీరేష్,నరసింహులు,పార్టీ నాయకులు మరియు ఉపాధ్యాయులు,విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు



# అభివృద్ధి పనుల సమీక్షలో ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డితో కలిసి పాల్గొన్న. కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి

తెలంగాణ స్టేట్ బ్యూరో కడిదల రామారావు (శుభోదయం న్యూస్):హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లో వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలోని వివిధ అభివృద్ధి పనులపై వరంగల్ కుడా ఛైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి, జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్, జిడబ్ల్యూఎంసి కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ మరియు ఇతర శాఖల అధికారులతో ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి సమీక్ష నిర్వహించారుఈరోజు హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాలులో వరంగల్ పశ్చిమ నియోజకవర్గం లోని భద్రకాళీ దేవాలయం మాఢ వీధుల నిర్మాణం, కాకతీయ మ్యూజికల్ గార్డెన్ పునరుద్ధరణ పనులు, వేయి స్తంభాల దేవాలయం, సివిల్ సప్లై గోదాంలు, కాజీపేట ఆర్ఓబి తదితర అభివృద్ధి అంశాలపై జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, హనుమకొండ ఆర్డీవో రాథోడ్ రమేష్, కుడా పీవో అజిత్ రెడ్డి, ఆర్ అండ్ బి ఈఈ సురేష్ బాబు, భూమి కొలతల శాఖ ఏడి శ్రీనివాసులు, ఇతర శాఖల అధికారులతో ఎమ్మెల్యే సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా అభివృద్ధి పనుల పురోగతి, తీసుకుంటున్న చర్యలపై ఆయా శాఖల అధికారులు ఎమ్మెల్యేకు వివరించారు. ఈ సందర్భంగా భద్రకాళి మాఢ వీధుల నిర్మాణంపై కుడా పిఓ అజిత్ రెడ్డి మాట్లాడుతూ భద్రకాళి దేవాలయ మాఢ వీధుల నిర్మాణంలో భాగంగా 800 మీటర్లకు గాను ఇప్పటివరకు 400 మీటర్ల వరకు పనులు పూర్తయ్యాయని మిగతా పనులను కూడా త్వరగా పూర్తి చేస్తామని పేర్కొన్నారు. దీనిపై ఎమ్మెల్యే స్పందిస్తూ మాఢ వీధుల నిర్మాణం పనులను త్వరగా



పూర్తిచేయాలని పేర్కొన్నారు. కాజీపేట ఆర్ఓబి పనులు వేగంగా జరగాలని ఎమ్మెల్యే అన్నారు. ఆర్ఓబి పనుల విషయంలో జాప్యం చేయకుండా త్వరగా పూర్తయ్యే విధంగా ఆర్ అండ్ బి అధికారులు చర్యలు చేపట్టాలన్నారు

## గణనాథుని శోభాయాత్రకు సర్వం సిద్దం -జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్

సంగారెడ్డి, (శుభోదయం న్యూస్): గణనాథుని శోభాయాత్రకు సర్వం సిద్దం చేశామని, పెద్ద శబ్దాలతో కూడిన డి.జె సౌండ్స్ వినియోగించరాదనీ, నిమర్జన సమయంలో సమయమనం పాటించాలని, శోభాయాత్ర, నిమర్జన సమయంలో ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా సుమారు 800 మంది పోలీసులతో ప్రత్యేక బందోబస్తు ఏర్పాట్లు జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ తెలిపారు. బుధవారం ఎస్పీ మాట్లాడుతూ,గురువారం, శనివారం జిల్లా వ్యాప్తంగా అధిక సంఖ్యలో వినాయకుల నిమర్జనాలు జరగనున్న నేపధ్యలో ఎలాంటి



అవాంచనీయ సంఘటనలు జరగకుండా సుమారు 800 మంది పోలీసులతో ప్రత్యేక బందోబస్తు ఏర్పాట్లను చేసినట్లు జిల్లా ఎస్పీ వివరించారు.గణేష్ శోభాయాత్ర వెళ్ళే మార్గంలో కరెంట్ వైర్ లేకుండా సంభందిత శాఖలకు అధికారులతో సమన్వయం చేసుకోవాలని అధికారులకు సూచించారు.ట్రాఫిక్ కు అంతరాయం కలగకుండా ట్రాఫిక్ డైవర్షన్ చేయడం జరుగుతుందని అన్నారు. పలు ప్రధాన కూడళ్లలో, మజీద్లు,దర్గాలలు,చర్చీల పై రంగులు (గులాల్) పడకుండా ఎతైన బారికెట్స్ తో పాలితిన్ కవర్లను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.శోభా యాత్రను వీక్షించడానికి వచ్చే ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని ప్రధాన కూడళ్లలో పోలీస్ పికెట్స్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.నిమర్జనం జరిగే చెరువులు,కుంటల వద్ద నీళ్ళలోనికి దిగకుండా బారికెట్స్ ఏర్పాటు చేయించడం జరిగిందని, విగ్రహాలను నిమర్జనం చేయడానికి క్రేన్ లను అందుబాటులో ఉంచడం జరిగిందని,ప్రమాదవశాత్తు అనుకోని ప్రమాదం జరిగిన తక్షణం స్పందించడానికి గజ-ఈతగాళ్లను అందుబాటులో ఉంచడం జరిగిందన్నారు.సబ్-డివిజన్ల వారీగా డీఎస్పీలచే బందోబస్తు ఏర్పాట్లను పర్యవేక్షించడం జరుగుతుందని, అనుకోని సంఘటనలు ఎదురైనప్పుడు తక్షణం స్పందించి, గుంపును చెదరకొట్టడానికి స్పెషల్ స్ట్రైకింగ్ ఫోర్స్, క్విక్ రియాక్షన్ టిమ్స్ సిద్దంగా ఉంటాయన్నారు. గణేష్ ఉత్సవ కమిటీ, మండప నిర్వాహకులు పోలీసు వారితో సహకరించాలని ఎస్పీ సూచించారు.

## గణనాథుడిని దర్శించుకుని, అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న కాట దంపతులు



అమీన్పూర్, (శుభోదయం న్యూస్): అమీన్‌పూర్ మున్సిపాలిటీ పరిధిలోని బీరంగూడ శివాలయం క్రాస్ రోడ్ వద్ద శ్రీ వరసిద్ధి వినాయక ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వినాయక చవితి ఉత్సవాల్లో భాగంగా ఏర్పాటు చేసిన వినాయక మండపాన్ని పటాన్‌చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కాట శ్రీనివాస్ గౌడ్ మరియు సంగారెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కాట సుధా శ్రీనివాస్ గౌడ్ కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి సందర్శించారు.ఈ సందర్భంగా గణనాథుడిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి,అనంతరం నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. నిర్వాహకులు కాట దంపతులను ఘనంగా సన్మానించారు.

## ఈనెల 6న సరితమ్మ జన్మదిన సందర్భంగా మెగా రక్తదాన శిబిరం

గద్వాల్, జిల్లా ప్రతినిధి -రమేష్ (శుభోదయం న్యూస్) :

బడుగుల సింహ స్వప్నం నముకున్న ప్రజల ఆశాజ్యోతి మన ప్రియతమ నాయకురాలు జెడ్పి మాజీ చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జి సరితమ్మ జన్మదిన సందర్భంగా కాంగ్రెస్ పార్టీ సరితమ్మ క్యాంప్ కార్యాలయం నందు శనివారం సెప్టెంబరు 06న సరిత తిరుపతయ్య దళం (ఎస్ ఆర్ టి పి) అధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేయడం జరిగింది.. కావున కాంగ్రెస్ పార్టీ తాజా మాజీ ప్రజాప్రతినిధులు, ఆయా స్థాయిల జిల్లా, తాలూకా,పట్టణ,మండల,గ్రామాల సీనియర్, యువజన,విద్యార్థి విభాగాల నాయకులు,కార్యకర్తలు అధికసంఖ్యలో పాల్గొని రక్తదానం చేసి చేయించి ఇట్టి కార్యక్రమం విజయవంతం చేయగలరని కోరుతున్నాము..



## ప్రజెంటేషన్ పాఠశాలలో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు




తెలంగాణ స్టేట్ బ్యూరో, దొమ్మాటి శివకుమార్ (శుభోదయం న్యూస్), సెప్టెంబర్ 4: విద్యార్థులకు నిరంతరం సరియైన మార్గదర్శకత్వం చేస్తూ భావి భారత పౌరులుగా తీర్చిదిద్దాలని పాఠశాల ప్రిన్సిపల్ సిస్టర్ జ్యోతి అన్నారు. గురువారం గుంటూరుపల్లి ప్రజెంటేషన్ పాఠశాలలో ఉపాధ్యాయుల దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల మేనేజర్, ప్రిన్సిపల్ సిస్టర్ జ్యోతి, నర్సరీ స్కూల్ ప్రిన్సిపాల్ జోలి జార్జ్ కలిసి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ... డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ ను ఆదర్శంగా తీసుకొని ఉత్తమ ఉపాధ్యాయులుగా పేరుపొందాలని కోరారు. ఈ వేడుకల్లో విద్యార్థులు ఆటపాటలతో పలువురిని అలరించారు. ఉపాధ్యాయులకు బహుమతులు అందజేసి సత్కరించారు. అదేవిధంగా పదవ తరగతి విద్యార్థులు స్వయం సంపరిపాలన దినోత్సవం నిర్వహించి ఒక్కరోజు ఉపాధ్యాయులుగా పనిచేసి సంతోషించారు. విద్యార్థులే ఉపాధ్యాయులుగా పనిచేయడం పట్ల ఉపాధ్యాయ బృందం హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వినాయక నవరాత్రి ఉత్సవాల్లో పాల్గొన్న..మాదిరి పృథ్వీరాజ్

పటాన్చెరు, (శుభోదయం న్యూస్): పటాన్‌చెరు డివిజన్ పరిధిలోని శాంతినగర్, బండ్లగూడ, జేపీ కాలనీ, గౌతమ్‌నగర్, నాగులమ్మ గడ్డ, గోకుల్ నగర్, మార్క్స్ నగర్, అంబేడ్కర్ కాలనీ పలు ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన వినాయక మండపాలను సందర్శించి గణనాథుని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.బీఆర్ఎస్ నాయకుడు, ఎండిఆర్ ఫౌండేషన్ కో-ఫౌండర్ మాదిరి ప్రిథ్వీరాజ్ పాల్గొని,భక్తులతో కలిసి అన్నదాన కార్యక్రమాల్లో భాగస్వామ్యంఅయ్యారు.భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్నదానం మహాదానం.ఆకలితో ఉన్నవారికి అన్నం పెట్టడం కన్నా గొప్ప పూజ మరొకటి లేదు.వినాయక ఉత్సవాలు సమాజంలో సానుభూతి,ఐక్యత, పంచుకోవాలనే భావాలను పెంపొందిస్తాయి.పండుగలు కేవలం వినోదం కోసం కాకుండా సేవా కార్యక్రమాలకు వేదికలు కావాలి.యువత సమాజ సేవలో ముందడుగు వేయాలి అని పిలుపునిచ్చారు.వినాయక నవరాత్రి ఉత్సవాల అసలైన స్ఫూర్తి భక్తి, ఐక్యత,సేవ,పంచుకోవడం అని అన్నారు.





## భానూర్ బడ గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో అన్నదానం



పటాన్చెరు, (శుభోదయం న్యూస్): సంగారెడ్డి జిల్లా పటాన్ చెరు మండలం భానూరు గ్రామంలోని వినాయక ఉత్సవ కమిటీ సభ్యులు గత 11 సంవత్సరాలుగా ఎంతో ఘనంగా వినాయక మండపం ఏర్పాటు చేసుకొని ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నామని అందులో భాగంగా ఈరోజు అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఉత్సవ కమిటీ సభ్యులు తెలపడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన పెద్దాపురం నరసింహ మాట్లాడుతూ గత 11 సంవత్సరాలుగా వినాయకుని ప్రతిష్టించి దిగ్విజయంగా పూజలు నిర్వహించడం ఎంతో సంతోషంగా ఉందని అన్నారు మన హిందూ ధర్మాన్ని కాపాడాలని అన్నారు.ఈ మధ్య నేను చూస్తున్నాను చాలా చోట్ల వినాయకుని ప్రతిష్టిస్తున్నారు కానీ రాత్రి 7 అవ్వగానే పరదా వేసేసి వెళ్ళిపోతున్నారు, అలా కాకుండా ఇక్కడ మన హిందూ ధర్మాన్ని కాపాడుతున్నారు. కాబట్టి చాలా సంతోషంగా ఉంది అని అన్నారు. అదేవిధంగా పాండు గౌడ్ మాట్లాడుతూ గ్రామ ప్రజలు కూడా ఎంతో సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారు అని అన్నారు. అదేవిధంగా నితీష మాట్లాడుతూ ఇంత మంచి కార్యక్రమాన్ని వినాయక మండపాన్ని నిర్వహించి అందరూ బాగుండాలని దినదిన అభివృద్ధి చెందాలని ఆ భగవంతుని ఆశీర్వాదాలు అందరిపై ఉండాలని కోరుకున్నారు. మాణిక్యం మాట్లాడుతూ ఈ కార్యక్రమంలో పాల్గొన్న శ్రీ వినాయక ఉత్సవ కమిటీ సభ్యులు మాణిక్యం, స్వతంత్ర రెడ్డి, వంశీ గౌడ్, రమేష్, వెంకటేష్, రవీందర్ రెడ్డి, రాజేష్, శ్రీకాంత్ గౌడ్, ప్రవీణ్ యాదవ్, జనార్దన్ రెడ్డి, కాంతి రెడ్డి, ఎస్ మహేందర్ రెడ్డి, ఉత్సవ కమిటీ మెంబర్స్.. అన్నదాన కార్యక్రమానికి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## లారీ నడుపుతుండగా గుండెపోటుతో మరణించిన డ్రైవర్

### -చాతిలో నొప్పి రావడంతో గ్రహించిన సైడ్ కాపీన డ్రైవర్

తెలంగాణ స్టేట్ బ్యూరో కడిదల రామారావు (శుభోదయం న్యూస్):
నల్లగొండ జిల్లా దామెర చర్ల ప్రాంతానికి చెందిన లారీ డ్రైవర్ తన లారీలో నిన్నటి రోజు సిమెంట్ బస్తాలను స్థానిక వేలేరు మండలంలోని పిచర గ్రామంలో అన్లోడ్ చేసి వస్తున్న క్రమంలో లారీ నడుపుతున్న సమయంలోనే మల్లికుదుర్ల గ్రామం వద్ద సదరు లారీ డ్రైవర్ శ్రీనివాస్ కి గుండెపోటుతో లారీలోనే మరణించాడు. సమాచారం అందుకున్న వేలేరు ఎస్.ఐ సురేష్ తన సిబ్బందితో కలిసి వెళ్లి లారీలో విగతజీవిగా పడి ఉన్న శ్రీనివాస్ మృతదేహాన్ని తన సిబ్బంది మరియు స్థానికులతో కలిసి లారీ నుండి దింపి టాటా మ్యాజిక్ ఆటో వ్యాన్ లోకి ఎక్కించి మృతుడి కుటుంబ సభ్యులకు సమాచారందించి డ్రైవర్ మృతదేహాన్ని %వీ+వీ% తరలించారు. ఈ సంఘటనపై వేలేరు ఎస్సై సురేష్ వేగంగా స్పందించి, మృతదేహాన్ని లారీ నుండి వ్యాన్ లోకి ఎక్కిచడంలో ఎస్. ఐ లారీ నుండి బాడీని కిందికి దించి వ్యాన్లోకి ఎక్కించడం జరిగింది స్థానికులు ఎస్సై చేసిన సేవలను ప్రశంసించారు.




## వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్‌ల రాష్ట్ర కార్యవర్గం ఏర్పాటు



తెలంగాణ స్టేట్ బ్యూరో కడిదల రామారావు (శుభోదయం న్యూస్):
తెలంగాణ రాష్ట్రంలో ఇప్పటివరక ఏర్పడినటువంటి 170వ్యవసాయ మార్కెట్ కమిటీ ల మేడ్చల్ శివారులో తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ల సమావేశం నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా నూతన రాష్ట్ర కార్యవర్గాన్ని ఎన్నుకోవడం జరిగింది.
వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ల రాష్ట్ర ఫోరం అధ్యక్షునిగా ముప్ప గంగారెడ్డి(నిజామాబాద్) గౌరవ అధ్యక్షులుగా చిలుక మధుసూదన్ రెడ్డి (గడ్డి అన్నారం)ప్రధాన కార్యదర్శిగా నరసింహ యాదవ్ (మేడ్చల్) ఉపాధ్యక్షునిగా ఆనందరావు పటేల్ (భైంసా) ముఖ్య సలహాదారుగా
గంట సంజీవరెడ్డి (కేసముద్రం) రూప్లనాయక్ (ధర్మారం)
పొట్టూరి మహేష్ (చొప్పదండి) తిరుమల తిరుపతి (గోపాలరావుపేట) డైరెక్టర్స్ గా చందుపట్ల రాజిరెడ్డి (పరకాల) సుధాకర్ రెడ్డి (రాయకోడు) ఝాన్సీ రాణి (కమలాపూర్)
అంజిరెడ్డి (కోరుట్ల)వెంకటయ్య (చౌటుప్పల్) హనుమంతరావు (ఖమ్మం)
అనిత (మహబూబ్నగర్) లక్ష్మి (హైదరాబాద్) లు ఎన్నికయ్యారు



# ఉత్తమ విద్యా ప్రమాణాలతో కేజీబీవీలు ప్రథమ స్థానంలో నిలవాలి -జిల్లా అదనపు కలెక్టర్ నగేష్

రామాయంపేట (శుభోదయం న్యూస్) సెప్టెంబర్ 4:- మెదక్ జిల్లా రామాయంపేట మున్సిపాలిటీ పరిధిలోని కోమటిపల్లిలోని కెజిబివి రెసిడెన్షియల్ స్కూల్ మరియు కళాశాలను గురువారం నాడు మెదక్ జిల్లా అదనపు కలెక్టర్ నగేష్ సందర్శించారు.విద్యార్థినిల విద్యాసామర్థ్యాలను వారి తరగతి గదిలోకి వెళ్లి అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ నగేష్ మాట్లాడుతూ ఉత్తమ విద్యా ప్రమాణాల దిశగా కేజీబీవీలు ముందుకు పోతున్నాయని అవి ప్రథమ స్థానంలో నిలవాలన్నారు.చక్కటి విద్యను కేజీబీవీలో విద్యార్థులకు అందించే దిశగానే ఉపాధ్యాయులు పనిచేయాలన్నారు.కేజీబీవీలో విద్యార్థినిల సామర్థ్యాలను తరగతి గదిలో పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు.తాజా కూరగాయలు ఆహార పదార్థాలు నాణ్యత ఉండాలని విద్యార్థినులకు మంచి భోజనం అందించాలని ఆయన సిబ్బందికి సూచించారు.

# స్వచ్ఛ మున్సిపాలిటీకి ప్రతి ఒక్కరు కృషి చేయాలి -అసిస్టెంట్ డైరెక్టర్ జ్యోష్ణ




రామాయంపేట (శుభోదయం న్యూస్) సెప్టెంబర్ 4:- మెదక్ జిల్లా రామాయంపేట మున్సిపాలిటీ పట్టణంలో ప్రభుత్వం నిర్దేశించిన వంద రోజుల ప్రణళికలో భాగంగా గురువారం నాడు తెలంగాణ రాష్ట్ర మున్సిపాలిటీ కార్యాలయం అసిస్టెంట్ డైరెక్టర్ జోష్ణ పట్టణంలో పర్యటించారు.రామాయంపేట పట్టణంలో ఆమె శానిటేషన్ పనులు వాటర్ ట్యాంకులు హరితహారం నర్సరీ పార్కులు వాల్ పెయింట్స్ డ్వాక్రా గ్రూపుల యొక్క చేపట్టబడిన పనులను పర్యటిస్తూ పర్యవేక్షించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మున్సిపాలిటీ ప్రజలు ఎక్కడ దొరుకుతే అక్కడ చెత్త వెయ్యరాదని,ఈ వర్షాకాలం సీజన్ లో ప్రజలు తమ ఇళ్ల చుట్టూ ఉన్న పరిసరాలను ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉంచుకోవాలన్నారు.లేనియెడల ప్రజలు అనారోగ్యాలకు గురయ్యే పరిస్థితి ఏర్పడుతుందన్నారు.ప్రతి ఒక్కరూ స్వచ్ఛ మున్సిపాలిటీకి కృషి చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఎం.దేవేందర్ ఏఈ మహేష్ సానిటరీ ఇన్స్పెక్టర్ సైదయ్య మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పాతూరు గణేశుని నిమజ్జనం

**–గణపతికి పూజ చేసి శోభా నిర్వహించిన పి,దుర్గ ప్రసాద్ అర్చకులు నవీన్ శర్మ**

పాపన్నపేట, సెప్టెంబర్ 04 (శుభోదయం న్యూస్): పాపన్నపేట లోని పాతూరు హనుమాన్ ఆలయం వద్ద ఏర్పాటు చేసిన గణేష్ ని శోభాయాత్ర కార్యక్రమం గురువారం నిర్వహించారు గణేశుని నిమజ్జన కార్యక్రమానికి సంస్కృతిక కార్యక్రమాలతో వివిధ ప్రాంతల నుండి వచ్చిన వారు వివిధ ఆట పాటలతో కన్నుల పండుగ శోభాయాత్ర కార్యక్రమనీ పోతేదర్ దుర్గాప్రసాద్ నవీన్ శర్మ ఆధ్వర్యంలో శోభయాత్ర కొనసాగింది



ఈ కార్యక్రమాన్ని తిలకించేందుకు వివిధ గ్రామాల నుండి ప్రజలు పాతుర్ కాలనీ వాసులు సహారా యూత్ సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొనీ గణేశుని శోభాయాత్ర నిర్వహించారు.

# సిబిఐటిలో మెడిటేషన్ సెషన్లు

హైదరాబాద్, (శుభోదయం న్యూస్): సిబిఐటి వ్యాయామ విద్యా విభాగం వారు ఇషా ఫౌండేషన్ సమన్వయంతో విద్యార్థులకు మెడిటేషన్ నిర్వహించారనీ ప్రిన్సిపల్ ప్రొఫెసర్ సి వి నరసింహులు తెలియజేశారు. ప్రిన్సిపల్ మాట్లాడుతూ విద్యార్థులలో ఏకాగ్రత పెంపొందించుకోవడానికి మెడిటేషన్ అనేది చాలా ముఖ్యమైనదని, ఈ కార్యక్రమాన్ని ఇషా ఫౌండేషన్ వారి సహకారంతో నిర్వహిస్తున్నామని భవిష్యత్తులో విద్యార్థులకు ఉపయోగపడే కార్యక్రమాలు మరిన్ని నిర్వహిస్తామని తెలిపారు. విద్యార్థులకు సెషన్ నిర్వహించిన ఇషా యోగా సెంటర్ వాలంటీర్లు సంధ్య మరియు ప్రీతి లను విద్యార్థులకు మెడిటేషన్ గురించి చక్కగా వివరించినందుకు వారిని అభినందించారు. ఈ కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహించినందుకు డాక్టర్ ఆర్ రాజేశ్వరి, హెడ్ డిపార్ట్మెంట్ ఆఫ్ ఫిజికల్ ఎడ్యుకేషన్ మరియు చైతన్య క్రీడా స్పోర్ట్స్ క్లబ్ మెంబర్లను అభినందించారు.



# బ్యాంక్ మేనేజర్‌కి ఘనసన్మాణం



బీర్కూర్, మండలం రిపోర్టర్ (శుభోదయం న్యూస్):కామారెడ్డి జిల్లా బీర్కూరు మండల కేంద్రంలో తెలంగాణ గ్రామీణ బ్యాంక్ లో గత కొంత కాలంగా బ్యాంక్ మేనేజర్ గా విధులు నిర్వర్తిస్తున్న ప్రవీణ్ బదిలీ పై నల్గొండ జిల్లాకు వెళ్లిన ఆయనకు ఆయన గ్రామానికి చేసిన సేవలను కొనియాడి బీర్కూర్ పట్టణ కేంద్రానికి చెందిన ఆవారి ప్రవీణ్ కుమార్ నాందేవ్ సార్లు ఘనంగా సన్మానించారు.

# విశ్వకర్మ సంఘం ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం

జిన్నారం, (శుభోదయం న్యూస్): జిన్నారం మున్సిపాలిటీ కేంద్రంలో విశ్వకర్మ సంఘం సభ్యులు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీఎంపీపీ రవీందర్ గౌడ్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వడ్డే కృష్ణ, సోలక్పల్లి మాజీ సర్పంచ్ శ్రీకాంత్ రెడ్డి, ముఖ్య అతిథులుగా విచ్చేశారు. అన్నదాన ప్రసాదములు ఆ వినాయకుని ఆశీర్వాదము తీసుకొని విశ్వకర్మ సంఘం సభ్యులను అభినందించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎనగండ్ల నరేందర్ గౌడ్, పల్నాటి భాస్కర్, శ్రీకాంత్, మ్యాదరి ప్రవీణ్, విశ్వకర్మ సంఘం అధ్యక్షుడు రామ్మూర్తి చారి, వడ్ల ఆనంద్ చారి, వడ్ల నాగేష్ చారి, కమ్మరి విష్ణుమూర్తి చారి, కాశ నాగభూషణం చారి, వడ్ల బిక్షపతి చారి, అశోక్ చారి, వడ్ల వీరేష్ చారి, వడ్ల శ్రీనివాస్ చారి, వడ్ల రాజు చారి, మహంకాళి కిషోర్ చారి, వడ్ల జీతాచారి, తదితరులు పాల్గొన్నారు.



# మున్సిపాలిటీ కార్మికులకు ఎనర్జీ డ్రింక్స్ ను అందజేసిన లయన్స్ క్లబ్ సభ్యులు




రామాయంపేట (శుభోదయం న్యూస్) సెప్టెంబర్ 4:- మెదక్ జిల్లా రామాయంపేట మున్సిపాలిటీ కార్యాలయంలో గురువారం నాడు లయన్స్ క్లబ్ అధ్యక్షులు దేమే యాదగిరి,జిల్లా అధ్యక్షులు పోదేండ్ల లక్ష్మణ్ యాదవ్ మరియు వంగరి కైలాస్, దోమకొండ శ్రీనివాస్ ఆధ్వర్యంలో మున్సిపాలిటీ కార్మికులకు మరియు పారిశుధ్య కార్మికులకు ఓఆర్ఎస్ ఎనర్జీ డ్రింక్స్ ను మున్సిపల్ కమిషనర్ ఎం దేవేందర్ చేతుల మీదుగా అందించారు.ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ అధ్యక్షులు దేమే యాదగిరి మాట్లాడుతూ మున్సిపాలిటీలో పారిశుద్ధ కార్మికులు ప్రతిరోజు ఉదయం నుండి సాయంత్రం వరకు పనిచేస్తూ అలసిపోవడం జరుగుతుందని వారు ఆరోగ్యంగా ఉండేందుకు ఈ ఎనర్జీ డ్రింక్స్ ను అందించడం జరిగిందన్నారు.రాబోయే రోజుల్లో పారిశుధ్య కార్మికుల కోసం లయన్స్ క్లబ్ తరఫున అనేక సేవా కార్యక్రమాలు చేపడతామన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది శ్రీధర్ రెడ్డి ఆర్ఐ చల్మెడ ప్రసాద్ పోచమ్మల శంకర్,సురేష్ పారిశుద్ధ్య కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# దంతేపల్లి గ్రామంలో గుండెపోటుతో యువకుడు మృతి

రామాయంపేట (శుభోదయం న్యూస్) సెప్టెంబర్ 4:- మెదక్ జిల్లా రామాయంపేట మండల పరిధిలోని దంతేపల్లి గ్రామంలో గుండెపోటుతో ఓ యువకుడు మృతి చెందిన ఘటన చోటుచేసుకుంది.పోలీసుల కథనం ప్రకారం పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి.దంతేపల్లి గ్రామానికి చెందిన కేసరి నరేష్ (22) గురువారం నాడు ఉదయం 6 గంటల సమయంలో ఆకస్మికంగా ఛాతి నొప్పితో బాధపడుతున్నాడు.వెంటనే కుటుంబ సభ్యులు అతడిని చికిత్స కోసం కామ్రియాల ఆసుపత్రికి తరలిస్తుండగా,మార్గమధ్యంలో ఉదయం 7.30 గంటల సమయంలో దంతేపల్లి శివారులో ఆయన పరిస్థితి విషమించి మృతిచెందాడు.మృతుడు దుర్గయ్య కుమారుడు వ్యవసాయ వృత్తితో జీవనం కొనసాగిస్తున్నాడు.నరేష్‌కు భార్య మహేశ్వరి,ఒక పాప ఉన్నారు.ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు రామాయంపేట ఎస్సై బాలరాజ్ తెలిపారు.





# వినాయక చవితి ఉత్సవాల్లో పాల్గొన్న ఆదర్శ్ రెడ్డి దంపతులు

పటాన్చెరు, (శుభోదయం న్యూస్): పటాన్‌చెరు నియోజకవర్గం భారతి నగర్ డివిజన్‌లో వినాయక చవితి ఉత్సవాల సందర్భంగా ఏర్పాటు చేసిన గణేశ మండపాలను పటాన్‌చెరు నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ కోఆర్డినేటర్ ఆదర్శ్ రెడ్డి,కార్పొరేటర్ సింధు ఆదర్శ్ రెడ్డి సందర్శించారు.ఈ సందర్భంగా గణనాథుని ప్రత్యేక దర్శనం చేసి పూజలు నిర్వహించారు.భారతి నగర్ డివిజన్ లో విద్యుత్ నగర్,బి.డి.ఎల్ కాలనీ,ఎల్.ఐ.జీ లో పలు పార్కు లో మరియు రామచంద్రపురం డివిజన్ లో నీ కానుకుంట,సండే మార్కెట్,మయూరి నగర్,బీరంగూడ లో ఏర్పాటు చేసిన గణనాథునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో రామచంద్రపురం మాజీ కార్పొరేటర్ తొంట అంజయ్య, భక్తులు విశేషంగా పాల్గొని ఉత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.

# దామర చెరువు అక్రమాలపై హైడ్రా అధికారుల తనిఖీ

జిన్నారం, (శుభోదయం న్యూస్): జిన్నారం మండలం బొల్లారం పురపాలక సంఘం పరిధిలోని దామరచెరువును అక్రమిస్తున్నారని వచ్చిన ఫిర్యాదులపై హైడ్రా అధికారులు గురువారం తనిఖీలు నిర్వహించారు. చెరువు భూమిని స్వంతం భూమిలా మార్చుకుని నిర్మాణాలు చేపడుతున్నారన్న సమాచారం మేరకు పర్యటించిన వారు అక్రమ కట్టడాలను పరిశీలించారు. ఈ సందర్భంగా హైడ్రా అధికారులు మాట్లాడుతూ ప్రజల ప్రయోజనాల కోసం ఉండే కుంటలు, చెరువులను అక్రమించడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇటువంటి చర్యలు చేయబడినట్లైతే, చట్టపరంగా కట్టిన చర్యలు తప్పవు అని హెచ్చరించారు. పూర్తి విచారణ అనంతరం తగిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ తనిఖీల్లో హైడ్రా డీఈఈ అర్చన, హైడ్రా సిఐ బాలగోపాల్, హైడ్రా ఎమ్మార్వో హర్షదీప్ సింగ్, జిన్నారం ఎమ్మార్వో దేవదాస్, రెవెన్యూ, మున్సిపల్, హైడ్రా శాఖలకు చెందిన అధికారులు పాల్గొన్నారు.



# జార?ండ్ తరహాలో ఉద్యమకారులను గుర్తించాలి : సంగిశెట్టి క్రిస్టఫర్

వలిగొండ మండల రిపోర్టర్ (శుభోదయం న్యూస్): తెలంగాణ రాష్ట్ర సాధన కోసం పోరాటాలు చేసిన ఉద్యమకారులను ఝార?ండ్ తరహాలో గుర్తించాలని మలిదశ ఉద్యమకారుడుతెలంగాణ ఉద్యమకారుల జాయింట్ యాక్షన్ కమిటీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సంఘీశెట్టి క్రిస్టఫర్ అన్నారు ఆయనగురువారంవిలేకరుల సమావేశంలో మాట్లాడుతూ జార?ండ్ రాష్ట్రంలో అక్కడి ప్రభుత్వం రాష్ట్ర సాధన కోసం పోరాటం చేసినఉద్యమకారులను గౌరవిస్తూ ప్రతి నెల నెల గౌరవ వేతనం ఇస్తూ ఇండ్లు హెల్త్ కార్డు బస్సు పాసు లాంటి రాయితీలు కల్పిస్తూ గౌరవిస్తుంది మరి తెలంగాణ రాష్ట్రంలో రాష్ట్ర సాధన కోసం పోరాటాలు చేసిన ఉద్యమకారులను నేటి వరకుగుర్తించకపోవడం దుర్మార్గమని ఆయన అన్నారు ఇప్పటికైనా ప్రభుత్వంఉద్యమకారులకు ఇచ్చిన హామీలను అమలు చేసి 250 గజాల ఇంటి స్థలంతో పాటు 30 వేల రూపాయల పెన్షన్ ఇచ్చి తెలంగాణ సమరయోధులుగా గుర్తించాలని ఆయన డిమాండ్ చేశారు.



# జిల్లా ఉత్తమ ఉపాధ్యాయునిగా ఎండి ఫరూక్ అలీ

వలిగొండ మండల రిపోర్టర్ (శుభోదయం న్యూస్):జిల్లా ఉత్తమ ఉపాధ్యాయునిగా మండల పరిధిలోని లోతుకుంట ఆదర్శ పాఠశాలలో గణిత విద్యా బోధన చేస్తున్న ఎండి.ఫరూక్ అలీ ఎన్నికయ్యారు. గత 12 సంవత్సరాలుగా 9,10 మరియు ఇంటర్మీడియట్ విద్యార్థులకు గణితం బోధిస్తూ ఉత్తమ ఫలితాలు సాధిస్తున్నారు. విద్యార్థులకు గణితం పై ఉన్న భయాన్ని తొలగించడం కోసం నూతన బోధన పద్ధతులను అవలంబిస్తూ విద్యార్థులను బోధన అభ్యాసనలో భాగస్వామ్యం చేస్తూ గణిత అభ్యసనం సులభతరం చేస్తూ విద్యార్థులకు గణితం పై ఆసక్తిని కలిగిస్తున్నారు. ఎందరో విద్యార్థులను ఎంసెట్లో ఉత్తమ ర్యాంకులు సాధించడానికి నిరంతరం విద్యార్థులకు మార్గ నిర్దేశం చేశారు. తనకు ఉత్తమ ఉపాధ్యాయునిగా అవార్డు రావడం పై ఆయన స్పందిస్తూ ఇది తనకు చాలా సంతోషం కలిగించిందని తనపై ఉన్న బాధ్యతను ఇంకా పెంచిందని తెలిపారు. విద్యార్థులు గణితం ఇష్టంగా అభ్యసించడం వారి బంగారు భవిష్యత్తుకు పునాది అవుతుందని తెలిపారు. ఈ సందర్భంగా ఆయనను ఆదర్శ పాఠశాల మరియు కళాశాల ప్రిన్సిపల్ రహీ సున్నిసా బేగం మరియు అధ్యాపక బృందం ఆయనకు అభినందనలు తెలియజేశారు.



# యువజన సంఘాల గణనాధులను దర్శించుకున్నసిఎన్‌రెడ్డి అభితెజ్ రెడ్డి

వలిగొండ మండల రిపోర్టర్ (శుభోదయం న్యూస్):యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని అరూరు గ్రామంలోనీ యువజన సంఘాలగణనాధులని దర్శించుకున్న,ఎస్సీ కాలనీయూత్,గణేష్ యూత్,జై శ్రీరామ్ యూత్,బద్దంరామకృష్ణారెడ్డి కాలనీ,యూత్, అరూరు డెవలప్మెంట్ కమిటీ చైర్మన్,సి,ఎన్, రెడ్డి,అభితే జ్‌రెడ్డి, పాల్గొనిప్రతి యువజన సంఘాలకు ఆర్థిక సహాయం చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు యువత తదితరులు పాల్గొన్నారు.



# మిలాద్-ఉన్-నబి: శాంతి మరియు ధ్యాన దినం మిలాద్-ఉన్-నబి ప్రాముఖ్యత

## -రచయిత : డాక్టర్ షేక్ అల్తాఫ్ హుస్సేన్ బాషా

హైదరాబాద్, (శుభోదయం న్యూస్): మిలాద్-ఉన్-నబి, లేదా మౌలిద్ అల్-నబి, ప్రతి సంవత్సరం ప్రవక్త ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వ సల్లం) జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని జరుపుకుంటారు. ఈ సందర్భం ఇస్లామిక్ చంద్ర క్యాలెండర్ యొక్క మూడవ నెల అయిన రబీ-ఉల్-అవ్వల్ 12వ తేదీన వస్తుంది మరియు ప్రపంచవ్యాప్తంగా ఉన్న ముస్లింలకు గొప్ప ఆధ్యాత్మిక ప్రాముఖ్యతను కలిగి ఉంది. ఇది ఇస్లామిక్ క్యాలెండర్లో అత్యంత ముఖ్యమైన సందర్భాలలో ఒకటి ఎందుకంటే ఇది ముస్లింలకు ప్రవక్త జీవితం, వ్యక్తిత్వం మరియు బోధనలను గుర్తు చేస్తుంది.

మిలాద్-ఉన్-నబి యొక్క ప్రాముఖ్యత ఈ క్రింది అంశాలలో ఉంది:

?ప్రవక్త జీవిత జ్ఞాపకం: ఈ రోజు ముస్లింలకు ప్రవక్త యొక్క సరళత, కరుణ మరియు న్యాయం యొక్క జీవితాన్ని గుర్తుచేసుకునే అవకాశాన్ని ఇస్తుంది. ఆయన బోధనలు మానవాళికి మార్గదర్శక కాంతిగా కొనసాగుతున్నాయి.

?శాంతి మరియు సోదరభావాన్ని ప్రోత్సహించడం: శాంతి, సమానత్వం మరియు పరస్పర గౌరవంపై కేంద్రీకృతమై ఉన్న ప్రవక్త సందేశం. సమాజంలో ఐక్యత మరియు సోదరభావం యొక్క బంధాలను బలోపేతం చేయడానికి మిలాద్-ఉన్-నబి ప్రజలను ప్రోత్సహిస్తుంది.

?జ్ఞాన వ్యాప్తి: ప్రవక్త బోధించిన నైతిక మరియు ఆధ్యాత్మిక విలువలను హైలైట్ చేస్తుంది, విశ్వాసులు




వాటిని రోజువారీ జీవితంలో అమలు చేయాలని గుర్తు చేస్తుంది.

?దాతృత్వం మరియు దయ యొక్క చర్యలు: పేదలు మరియు పేదల పట్ల శ్రద్ధ వహించడంలో ప్రవక్త యొక్క ఉదాహరణను అనుసరించి, అనేక సమాజాలు ఈ రోజున ధార్మిక కార్యకలాపాలను నిర్వహిస్తాయి.

?ఆధ్యాత్మిక పునరుద్ధరణ: మిలాద్-ఉన్-నబి ముస్లింలు తమ విశ్వాసాన్ని ప్రతిబింబించడానికి, క్షమాపణ కోరడానికి మరియు ధర్మబద్ధమైన జీవితం మరియు మానవాళికి సేవ చేయడానికి కృషి చేయడానికి ప్రేరేపిస్తుంది.

ఈ రోజున, మసీదులు, ఇళ్ళు మరియు వీధులను లైట్లు మరియు బ్యానర్లతో అలంకరిస్తారు. ప్రత్యేక సమావేశాలు జరుగుతాయి, ఇక్కడ పండితులు మరియు వక్తలు ప్రవక్త జీవితం మరియు బోధనలను హైలైట్ చేస్తారు, కరుణ, నిజాయితీ, సమానత్వం మరియు మానవాళికి సేవ చేయడం వంటి విలువలపై దృష్టి పెడతారు. భక్తి కవితలు (నాత్లు) పఠిస్తారు మరియు శాంతి మరియు సోదరభావం యొక్క ప్రవక్త సందేశాన్ని లోతైన గౌరవంతో



గుర్తుంచుకుంటారు. చాలా ప్రదేశాలలో, ఊరేగింపులు నిర్వహించబడతాయి, పేదలకు దాతృత్వం పంపిణీ చేయబడుతుంది మరియు ప్రవక్త యొక్క దాతృత్వ ఉదాహరణను ప్రతిబింబించడానికి సామూహిక భోజనాలు పంచుకుంటారు. ఈ రోజు కేవలం వేడుకల గురించి మాత్రమే కాదు, ఆలోచనల గురించి కూడా - ప్రవక్తను గౌరవించడానికి ఉత్తమ మార్గం ఆయన గొప్ప బోధనల ప్రకారం జీవించడం అని అందరికీ గుర్తు చేస్తుంది.

సారాంశంలో, మిలాద్-ఉన్-నబి అనేది ప్రవక్త జన్మదినాన్ని స్మరించుకోవడానికి మాత్రమే కాదు, శాంతియుత మరియు సామరస్యపూర్వక సమాజాన్ని నిర్మించడానికి ఆయన కరుణ, వినయం మరియు న్యాయం యొక్క వారసత్వం ఇప్పటికీ సంబంధితంగా ఉందని గుర్తు చేస్తుంది.



# బోయిన్ పల్లి మార్కెట్‌లో మంచినీటి కష్టాలు తీరనున్నాయి

## -సీఈఓకు చెక్కును అందజేస్తున్న మార్కెట్ కమిటీ సభ్యులు

తెలంగాణ స్టేట్ బ్యూరో, దొమ్మాటి శివకుమార్, (శుభోదయం న్యూస్), సెప్టెంబర్ 4: బోయిన్ పల్లి మార్కెట్ ఏర్పడిన నాటి నుండి నేటి వరకు వాటర్ పైప్ లైన్ లేకపోవడంతో రైతులు, అధికారులు ఎంతో అవస్థలకు గురైయ్యేవారని, మార్కెట్ కమిటీ చైర్మన్ ఆనంద్, వైస్ చైర్మన్ డి.బి దేవుడు, రాష్ట్ర ప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్లారు. వెంటనే బోయిన్ పల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ ఆనంద్ బాబు, ఉన్నత శ్రేణి అధికారి వెంకన్న నేతృత్వంలో వెంటనే బోర్డు అధికారుల ను కలిసి పైప్ లైన్ ఎస్టిమేట్ వేసుకుని వెను వెంటనే రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్ రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావును కలిసి వినతి పత్రం అందజేశారు. ఎప్పటికప్పుడు మంత్రులను కలిసి సాంక్షన్ చేయాలని పలు సార్లు కలవడంతో వెంటనే ముఖ్యమంత్రి , మంత్రుల చొరవతో రాష్ట్ర ప్రభుత్వం 55 లక్షల చెక్కును బోయిన్ పల్లి మార్కెట్ చైర్మన్ కు అందజేయగా, వెంటనే బోర్డు సి.ఈ.ఓ మధుకర్ నాయక్ కు అందజేసి, త్వరితగతిన మంచి నీటి పైప్ లైన్ పనులను ప్రారంభించాలని కోరారు. త్వరలోనే మంచిరెడ్డి పైపులను పనులను ప్రారంభిస్తామని, సీఈఓ మధుకర్ నాయక్ హామీ ఇచ్చారని, ఆనంద్ బాబు గౌడ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ వైస్ చైర్మన్ దేవేందర్, కమిషన్ ఏజెంట్ అసోసియేషన్ చైర్మన్ సోమ దేవేందర్ రెడ్డితో పాటు డైరెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల అభిప్రాయాలకు అనుగుణంగా కూటమి పాలన : ఎమ్మెల్యే ఇంటూరి

## మహాదేవపురంలో 20 లక్షల సీసీ రోడ్ల పనుల శంకుస్థాపన



కందుకూరు, అ

రాష్ట్రంలో నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో ఏర్పడిన కూటమి ప్రభుత్వం ప్రజల అభిప్రాయాలను ప్రతిబింబించేలా పరిపాలన సాగిస్తోందని కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు అన్నారు.

కందుకూరు మండలం మహాదేవపురం గ్రామంలో 20 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించబోయే సీ.సీ రోడ్ల శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్న ఆయన, భూమిపూజ చేసి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, కందుకూరు నియోజకవర్గంలో ఎన్ ఆర్ జి ఎస్ గ్రాంట్ ద్వారా 40 కోట్ల రూపాయల అభివృద్ధి పనులు జరుగుతున్నాయని పేర్కొన్నారు. ఇంత పెద్ద మొత్తంలో నిధులు కేటాయించినందుకు



రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి, పంచాయతీరాజ్ శాఖ మంత్రి, ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ కి నియోజకవర్గ ప్రజల తరపున ధన్యవాదాలు తెలిపారు. గత ప్రభుత్వంలో పంచాయతీరాజ్ వ్యవస్థ నిర్వీర్యమైందని, పల్లెల్లో నూతన రోడ్ల నిర్మాణం ఎక్కడ జరగలేదని విమర్శించారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి క్లిష్టంగా ఉన్నా, అనుభవజ్ఞుడైన ముఖ్యమంత్రి ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నారని తెలిపారు. వృద్ధులు, వితంతువులకు రూ.4 వేల పెన్షన్, వికలాంగులకు రూ.6 వేల పెన్షన్, శాశ్వత వికలాంగులకు రూ.15 వేల పెన్షన్ అందజేస్తున్నామని, మహిళలకు దీపం పథకం ద్వారా సంవత్సరానికి మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితంగా అందిస్తున్నామని పేర్కొన్నారు. అదేవిధంగా రైతులకు పెట్టుబడి సహాయంగా అన్నదాత సుఖీభవ కింద మొదటి విడతలో రూ.7 వేలను ఖాతాల్లో జమ చేశామని వివరించారు. రాష్ట్ర యువ నాయకులు మంత్రివర్యులు నారా లోకేష్ కృషితో త్వరలో కందుకూరు పారిశ్రామికంగా అభివృద్ధి చెందబోతోందని, రామాయపట్నం పోర్టు ఆరు నెలల్లో కార్యకలాపాలు ప్రారంభించబోతోందని చెప్పారు.





బిపిసిఎల్, ఇండోసోల్ వంటి భారీ పరిశ్రమలు రాబోతున్నాయని, వాటితో స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు లభిస్తాయని ఎమ్మెల్యే ఇంటూరి తెలిపారు. కార్యక్రమానికి విచ్చేసిన ఎమ్మెల్యేకి గ్రామస్తులు, పార్టీ కార్యకర్తలు ఘన స్వాగతం పలికి శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీరాజ్ అధికారులు, మండల పార్టీ అధ్యక్షుడు బుసారెడ్డి కృష్ణారెడ్డి, గ్రామ అధ్యక్షుడు హరికృష్ణ, నాయకులు నార్నే రోశయ్య, గుల్లా సుధాకర్, దామా అశోక్, గుల్లా సుబ్బయ్య, దామా చెంచయ్య, గుల్లా మాలకొండయ్య, పత్తిపాటి ప్రసాద్, తుమాటి నాగరాజు, మేనికొండ మధు తదితరులు పాల్గొన్నారు

# అంగన్వాడీ కేంద్రంలో అన్నప్రాసన చేస్తున్న సూపర్వైజర్ లక్ష్మి

తర్లుపాడు

మండల కేంద్రమైన తర్లుపాడు లోని నాయుడు పల్లి కాలనీ అంగన్వాడి కేంద్రం నందు బుధవారం అంగన్వాడి సూపర్వైజర్ లక్ష్మీ ఆధ్వర్యంలో కుందూరు ధనుంజయ రెడ్డికి అన్నప్రాసన కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా సూపర్వైజర్ లక్ష్మి మాట్లాడుతూ పుట్టిన బిడ్డకు ఆరు నెలలపాటు తల్లిపాలు ఇచ్చినచో బిడ్డ ఆరోగ్యంగా ఉంటారని ఆరు నెలల తర్వాత అన్నప్రాసన మొదలుపెట్టి రెండు సంవత్సరాల వరకు బిడ్డకు పాలిస్తూ అదనంగా అంగన్వాడీ కేంద్రంలో అందించే బాలామృతము గుడ్లు పాలుపౌష్టికాహారం అందించాలని ఆమె తల్లులకు తెలియజేశారు ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్త ఎక్కంటి శివ ఆయా సావిత్రి గర్భవతులు తల్లులు చిన్నారులు పాల్గొన్నారు

# వీరేపల్లిలో పొలంపిలుస్తుంది

## - వ్యవసాయ అధికారి డి.విజయ్ కుమార్

ఉలవపాడు,

మండలంలోని వీరేపల్లి గ్రామంలో పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారిణి సత్యవాణి పాల్గొన్నారు. రైతులు ప్రతి సంవత్సరం భూసార పరీక్షలు చేయించుకొని అందుకు అనుగుణంగా ఎరువులు వాడాలని తెలియజేశారు. భూమిలో కర్బన్ శాతం పెంచుకోవాలని అందుకోసం పచ్చిరొట్ట ఎరువులైన జనుము జిలుగ విత్తనాలు వేసి పుత దశలో కలియుదున్నాలని, విత్తనాలు సబ్సిడీలు పొందవచ్చునని, రసాయన ఎరువులు పురుగు మందులు వినియోగం తగ్గించి సేంద్రీయ పద్ధతిలో వ్యవసాయం చేయాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏ డి ఏ నర్సోజి, ఏ డి ఏ కేవీ శేషారెడ్డి, డి. విజయ్ కుమార్, మరియు వి ఏ ఏ, వి హెచ్ ఏ లు, శైలజ, వెంకట్రావు, షారుక్, మరియు గ్రామ రైతులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే కి ధన్యవాదాలు తెలిపిన గుత్తా మహేశ్వరరావు

వలేటివారిపాలెం, మండల అయ్యవారిపల్లి పోలినేని చెరువు అంక భూపాలపురం లింగపాలెం అమ్మపాలెం వలేటివారిపాలెం పోలినేనిపాలెం జెడ్ ఉప్పలపాడు కూని పాలెం కొండ సముద్రం నలదలపూరు కలవళ్ల వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ గా గుత్తా మహేశ్వరరావు నియమించిన మా ప్రియతమా శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావుకి గుత్తా మహేశ్వర రావు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.

# పవన్ కల్యాణ్ జన్మదినం సందర్భంగా బీసీ హాస్టల్ విద్యార్థులకు దుస్తులు పంపిణీ



లింగసముద్రం,

పవన్ కల్యాణ్ ఆశయాలు జనసేన పార్టీ సిద్ధాంతాలు కొనసాగేలా కందుకూరు నియోజకవర్గ జనసేన నాయకులు దేవళ్ళ భాస్కర్ రావు సూచనలు మేరకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి వర్యులు జనసేన అధినేత పవన్ కల్యాణ్ జన్మదినం పురస్కరించుకుని మండల కేంద్రములోని బిసి బాలికల హాస్టల్ విద్యార్థుల సమక్షంలో స్థానిక జనసేన సీనియర్ నాయకులు మైలా కేశవరావు( అద్వకేట్ ) దాతృత్వం తో జనసేన జిల్లా కార్యక్రమాల కార్యదర్శి కొణిదెన శ్రీనివాసులు నేతృత్వంలో కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈసందర్భంగా శ్రీనివాసులు తన సందేశాన్ని ఇస్తూ మా అధినేత గానే కాకుండా మహొన్నత వ్యక్తిత్వం



కలిగిన మేటి ఉత్తమ నాయకుడు పవన్ కల్యాణ్ ఈయన సారధ్యంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కొత్త ఒరవడిని సృష్టించబోతుంది. నిరంతరం ప్రజా క్షేమమే తన ధ్యేయంగా ఎలాంటి త్యాగాలు కైనా సిద్ధపడే ఉత్తమ నాయకుడే పవన్ కల్యాణ్ ఈయనను స్ఫూర్తిగా తీసుకుని ఎంతోమంది తమ వంతు సహకారం అందిస్తున్నారు. అలాంటి వారిలో మకుటం లేని మహారాజు వంటి మంచి మనసున్న వ్యక్తి మైలా కేశవరావు దాతృత్వం తో నేడు బిసి బాలికలకు పవన్ కల్యాణ్ జన్మదిన సందర్భంగా కేక్ కట్ చేసి వారికి దుస్తులు పంపిణీ చేయడం జరిగింది. కార్యక్రమంలో పాల్గొన్న మండల టిడిపి అధ్యక్షుడు పూరిమిట్ల గుర్నాథం లింగ సముద్రం మాజీ సర్పంచ్ ఉమ్మడిశెట్టి నాగేశ్వరరావు టిడిపి పట్టణ అధ్యక్షుడు గాలంకి ప్రసాద్ జనసేన నాయకులు అడపా శ్రీను ఎం మధు హాస్టల్ వార్డెన్ కృషేన్ మరియు వారి సిబ్బంది పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఎల్ఐసిఏజెంట్లకు వృత్తి పన్ను రద్దు చేయాలి

కనిగిరి,




ఎల్ఐసి ఏజెంట్లకు వృత్తి పన్ను ను రద్దు చేయాలని ,ఎల్ఐసి ఏఓఐ నూతన కమిటీ బుధవారం డిమాండ్ చేసింది. ఏజెంట్లకు ఇచ్చే గ్రూప్ ఇన్సూరెన్స్ ను ఏజెంట్లు కు జీవితాంతం ఇవ్వాలని ,మెడి క్లైమ్ క్లబ్ తో సంబంధం లేకుండా ప్రతి ఏజెంట్ కు ఇవ్వాలని, పాలసీదారులకు బోనస్ పెంచాలని, కనిగిరి ఎల్ఐసి శాటిలైట్ యూనియన్ గౌరవాధ్యక్షులు పశ్యావుల వెంకట్ నారాయణ డిమాండ్ చేశారు. పాలసీదారుల ఎంట్రీ వయస్సు 50 సంవత్సరాలు నుండి 60 సంవత్సరాలు వరకు పొడిగించాలని, పాలసీ దారులు తీసుకోవాలని పాలసీ లను కొంత సులభతరం చేయాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా లక్ష రూపాయలను బేసిక్ సమ్మర్డ్ ఉంచాలని కూడా డిమాండ్ చేశారు. అనంతరం ఏజెంట్ లు నూతన కమిటీని ఎన్నుకున్నారు. నూతన కమిటీలో గౌరవాధ్యక్షులు గా పశ్యావుల వెంకటనారాయణ , కమిటీ అధ్యక్షులుగా వి .కె .రావు, ప్రధాన కార్యదర్శిగా ఏ రాజశేఖర్ రెడ్డి, కోశాధికారిగా పువ్వాడి తిరుపతయ్య లను ఎన్నుకున్నారు. నెల్లూరు డివిజన్ అధ్యక్షులు బి శివయ్య ఆధ్వర్యంలో కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కమిటీ సభ్యులు గా,మీనిగ మధుసూదన్ రావు ,ఎస్ వీర అంకయ్య, కె అనూక్ బాబు ,మేకల వెంకటేశ్వర్లు, రాయళ్ళ సుబ్బ రాయుడును కమిటి సభ్యులు ఎన్నుకున్నారు.